# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 05, జనవరి 2026 | 16 పేజీలు




మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం కి ఆదివారం హెలికాప్టర్ లో చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి, మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మహబూబాబాద్ ఎస్పీ శబరిష్ , భూపాలపల్లి ఎస్.పి. సిరిశెట్టి సంకీర్త్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ లతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న పలు శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులను పరిశీలించారు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త



2 లో..



జంపన్నవాగు వద్ద ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి బ్యాంబు చికెన్ క్యాంటీన్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర టి.ఎస్ లతో కలిసి ప్రారంభించారు.అనంతరం మంత్రులు ఎంపి బలరాం నాయక్ తో కలిసి మేడారంలోని హరిత హోటల్ లో సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులతో , గుత్తేదారులతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

# ఛాలెంజ్‌గా ఆలయ.. పునరుద్ధరణ పనులు

## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ ప్రాకారం పిటి బీమ్స్ అమరికా పనులను, గద్దెల రాతి స్తంభాలపై బ్రాకెట్ లను త్వరిత గతిన ఏర్పాటు చేయాలని, ఆలయ ప్రాంగణ మరియు జాతర సివిల్ వర్క్స్, క్యూ లైన్స్ షెడ్స్ నిర్మాణం మొత్తం జనవరి 12వ తేది వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. నూతనంగా నిర్మించిన రహదారులకు ఇరువైపులా సైడ్ బర్మలను ఏర్పాటు చేయాలని పబ్లిక్ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి చూస్తే కఠిన చర్యలు



2 లో..

# సర్పంచులు.. సేవాభావంతో రాణించాలి!

## గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి

**హన్మకొండ బ్యూరో, జనవరి 4 (ప్రభాతవార్త)**

కక్షలు కార్పణ్యాలకు తావివ్వకుండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన పద్మశాలి ప్రజా ప్రతినిధులు సేవాభావంతో పనిచేసి రాణించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పిలుపు నిచ్చారు.పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్,పద్మశాలి డాక్టర్స్ అసోసియేషన్,పద్మశాలి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ సంయుక్తంగా ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను 'విక్టరీస్ ఫెలిసిటేషన్' నిర్వహించారు.హంటర్ రోడ్ లోని వేద బంక్వేట్ హాల్ జరిగిన ఈ కార్యక్రమానికి పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,వర్ధన్నపేట



2 లో..

# ఓ వైపు చలి.. మరో వైపు పొగమంచు

**-ఉదయం ౹౹వరకు తేరుకోని పొగమంచు**

**-దట్టమైన పొగమంచుతో వాహనదారుల ఇబ్బందులు**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

ఈ శీతాకాల సమయంలో చలితో ప్రజలు వణికిపోతుంటే మరో వైపు పొగమంచు వాహనదారులను భయపెడుతుంది. తెల్లవారు జాము నుండే దట్టమైన పొగమంచు జిల్లాను కమ్మేయడంతో రోడ్లు సరిగా

## ఛాలెంజ్‌గా ఆలయ పునరుద్ధరణ పనులు

(మొదటి పేజీ తరువాయి..)

తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా ఏర్పాటు చేయాలని, మేడారం ప్రాంతం సంక్రాంతి పండుగ ముందు నుంచి జనవరి 31 వరకు విద్యుత్ కాంతుల వెలుగులతో భక్తులకు కనిపించాలని వాటికోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబధిత అధికారులకు సూచించారు. జాతర పరిసరాలను జోన్స్, సెక్టార్స్ వారిగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని పారిశుధ్య పనులను చేపట్టాలని , పనుల విషయం లో నిరక్ష్యం వహిస్తే అధికారులు ఐనా గుత్తేదారులకు ఐనా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, ఎం పి బలరాం నాయక్ లు సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకొని, ఆలయ అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే కాదు ప్రపంచ చరిత్రలో గిరిజనులు సాంప్రదాయ బద్ధంగా, కోట్లాదిమంది గిరిజనేతరులు ఆరాధ్య దైవంగా పూజించే సమ్మక్క సారలమ్మ ఆలయ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. అనుకున్న గడువులోగా ఆలయ పునరుద్ధరణ పనులు సాగుతున్నాయి. ఈనెల 20వ తేదీలోగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకరోజు ముందే ఇక్కడికి వచ్చి రాత్రి బస చేసి తెల్లవారి ఉదయం ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తయిన సందర్భంగా ప్రారంభించుకునే కార్యక్రమం చేపట్టబోతున్నాం అని తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరలో మోలిక వసతులతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని పేర్కొన్నారు. మంత్రి సీతక్క ఇక్కడే ఉండి పునరుద్ధరణ పనులను పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేసే విధంగా కృషి చేస్తున్నారు.

అమ్మవార్ల దయతో ఆలయ పునరుద్ధరణ పనుల కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఛాలెంజ్ గా తీసుకొని చేపట్టిందని, తక్కువ సమయంలో రాతితో 200 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉండే విధంగా ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాం అని స్పష్టం చేశారు.

ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభించుకున్నది మొదలుకుని అధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు ఎంతో సహకరిస్తున్నారని అన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు వేగవంతంగా సాగే విధంగా సహకరిస్తున్న, సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్న అని అన్నారు. అనంతరం హెలికాప్టర్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి సీతక్క, ఎం పి బలరాం నాయక్ లు హైదరాబాద్ కు బయలుదేరివెళ్లారు.


## సర్పంచులు సేవాభావంతో రాణించాలి!

(మొదటి పేజీ తరువాయి..)

మాజీ శాసన సభ్యులు శ్రీ వన్నాల శ్రీరాములు లు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ సాంబారి సమ్మారావు, అఖిల భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గుండు ప్రభాకర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి నరెంద్ర కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ పదవి కీలకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రానున్న రోజుల్లో గ్రామ పంచాయతీలకు పెద్దపీట వేస్తుందని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆమె కోరారు. రానున్న మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో మరింత ఉత్సాహంతో పద్మశాలీలు పోటీ చేసి గెలుపొందాలని గుండు సుధారాణి పిలుపు నిచ్చారు. చట్ట సభల్లో పద్మశాలీలకు సరైన ప్రాతినిధ్యం లేదని, అది భవిష్యత్తులో కలుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. నూలు పోగు చిక్కుముడులు విప్పే నేర్పు ఉన్న పద్మశాలీలకు రాజకీయాలు చేయడం పెద్ద లెక్క కాదని ఆమె అన్నారు. కాకపోతే పద్మశాలీలలో ఐక్యత కొరవడిందని, అది భవిష్యత్తులో ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ఆమె కోరారు. కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ నిధులను గ్రామ పంచాయతీలకు విడుదల చేస్తుందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఖర్చుచేసి ప్రాధాన్యత పనులు ఎంచుకొని పూర్తి చేయాలని ఆమె సూచించారు. ప్రజలు మీ మీద ఎన్నో ఆశలు పెట్టుకుని గెలిపించారని వారి ఆశలకు అనుగుణంగా పని మంచి ప్రజా ప్రతినిధులుగా గుర్తింపు తెచ్చుకోవాలని గుండు సుధారాణి అన్నారు. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి మీ నియోజకవర్గాల శాసన సభ్యుల సహకారం తీసుకోవాలని. అందులో ఎలాంటి మొహమాటం ఉండకూడదని ఆమె సూచించారు. వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ రాజకీయాల్లో ముఖ్యంగా గుండె ధైర్యం అవసరమని. అలాంటి గుండె నిబ్బరం చేసుకుని గ్రామ ప్రజా ప్రతినిధులుగా గెలిచి వచ్చినందుకు అభినందనలు తెలిపారు. పద్మశాలీలు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించాలంటే స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ముఖ్య భూమిక పోషించాలని వన్నాల శ్రీరాములు పిలుపు నిచ్చారు. పద్మశాలీలు ఐక్యమత్యంగా సమన్వయంతో రాజకీయంగా ముందుకు సాగాలని వన్నాల సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. గ్రామ స్థాయిలో అనేక రాజకీయ ఈక్వేషన్స్ ఉంటాయని. వాటన్నింటిని గుండె ధైర్యంతో ఎదుర్కొంటేనే ప్రజలు హర్షిస్తారని వన్నాల అన్నారు. పద్మశాలీలు ఒకరిపై ఒకరు పోటీ చేసుకుని ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయని, అలాంటివి భవిష్యత్తులో జరుగకుండా పద్మశాలి జర్నలిస్టుల సంఘం భాద్యత తీసుకోవాలని వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు సూచించారు. పద్మశాలీలు ఎదిగినకొద్దీ ఒదిగి ఉండాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్ కోరారు. ఎవరి పార్టీలు వారికి ఉంటాయని కులం విషయానికి వచ్చినప్పుడు అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని అఖిల భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ పిలుపు నిచ్చారు. పద్మశాలి గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులకు పద్మశాలి ఉద్యోగుల సంఘం అండ దండలు అందిస్తామని, అందరు సక్రమ మార్గంలో పనిచేయాలని పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈద్ వెంకటేశ్వర్లు కోరారు. పద్మశాలీలు రాజకీయాల్లో కనువిప్పు తెచ్చుకోవాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ వన్నాల నరేందర్ కోరారు. సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి, మెండు రవిందర్, వల్లాల వెంకట రమణ, పద్మశాలి డాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్, పద్మశాలి విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మంత్రి సతీష్ కుమార్, రామా రవిందర్, పోస్టల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొద్దుల వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్ ప్రతినిధులు చెరుకు వేణుప్రసాద్, బండారి ప్రమోద్ కుమార్, దాసరి ధనుంజయ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్ కోశాధికారి, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం నేత స్వాగతోపన్యాసం చేశారు.

## ఓ వైపు చలి.. మరోవైపు పొగమంచు

(మొదటి పేజీ తరువాయి..)



కనిపించకపోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు మంచు సమయంలో ఎలాంటి ప్రయాణాలు చేయకూడదని అత్యవసరమైతే వాహనాలకు హెడ్‌లైట్స్ వేసుకొని నెమ్మదిగా ప్రయాణాలు చేయాలని పలువురు సూచిస్తున్నారు. వాహనదారులు ఇండికేట్ లైటింగ్ వేసుకొని వాహనాలను రోడ్డు ప్రక్కన నిలుపుకోవాలని మంచు తగ్గేంత వరకు వేచి చూడాలని చెబుతున్నారు. మంచు సమయంలో ప్రయాణాలు చేసేటప్పుడు కప్పేయడంతో ఎదుటి వాహనం దగ్గరకు వచ్చే వరకు కనపడక పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు హెచ్చరిస్తున్నారు. వాహనదారులు ప్రయాణాలు చేసే సమయాల్లో వేగం తగ్గించుకొని నెమ్మదిగా వాహనాలను నడుపాలని పలువురు సూచిస్తున్నారు. మరో వారం రోజుల పాటు ఈ మంచు ఉండే అవకాశం ఉందని నిపుణులు తెలియజేస్తున్నారు.

అదేవిధంగా మంచు సమయంలో చిన్న పిల్లలు, వృద్దులను బయటకు రానివ్వకుండా చూసుకోవాలని మంచు ప్రభావం వారిపై పడితే జలుబు, దగ్గు తదితర వ్యాదులతో అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని జాగ్రత్తలు పాటించాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా వాహనదారులు మంచు తగ్గే వరకు జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణాలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

# జిల్లాలో తొలిరోజు టెట్ పరీక్షలు ప్రశాంతం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, జనవరి 4 ప్రభాతవార్త:**

జిల్లాలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) మొదటి రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తిగా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ కీలక పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. జిల్లాలో టెట్ పరీక్షల నిర్వహణ కోసం మొత్తం రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్‌కు 44 మంది, రెండవ సెషన్‌కు 38 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. అలాగే అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్‌కు 60 మంది, రెండవ సెషన్‌కు 74 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ విధంగా మొదటి రోజు టెట్ పరీక్షలకు జిల్లాలో మొత్తం 400 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, అందులో 216 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షలకు హాజరై, 184 మంది అభ్యర్థులు గైహాజరు అయినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ అమలు చేస్తూ ప్రశాంత వాతావరణాన్ని కల్పించినట్లు ఆయన తెలిపారు. టెట్ పరీక్షల నిర్వహణలో పాల్గొన్న విద్యాశాఖ అధికారులు, కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, పర్యవేక్షకులు, సిబ్బంది, పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో పరీక్షలు సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మిగిలిన పరీక్షలు కూడా ఇదే విధంగా ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

## సమన్వయంతో పని చేస్తే అద్భుత ఫలితాలు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్

**కొత్తగూడెం, జనవరి 4 ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తే జిల్లాలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. టీఎన్జీవో, టీజీవో, ట్రస్మా ఆధ్వర్యంలో పాల్వంచలోని ఓ గార్డెన్ లో ఆదివారం నిర్వహించిన ఖిప్రగతి టుగెదర్ఖి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సాధించిన ప్రగతికి సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. జిల్లా అభివృద్ధికి కావలసిన వనరులు పుష్కలంగా ఉన్నాయని.. వాటిని ఉపయోగించుకోవడంలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మునగ, అజోల్ల, సమీకృత వ్యవసాయం, కొర్రమీను, కంజు పిట్టల పెంపకం, బయోచార్, ఇటుకల తయారీ వంటి వాటిల్లో మెరుగైన ఫలితాలు సాధించామని అన్నారు. వీటిపై మరింత దృష్టి సారిస్తే జిల్లా రైతాంగం ఆర్థికంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ... గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా వినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. ఇప్పటికే గిరిజన విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేందుకు కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగిస్తున్నామన్నారు. గిరిజన మ్యూజియాన్ని ఆధునికరించి సందర్శకుల సంఖ్యను పెంచినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డిఓ మధు, జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి ౖ వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బొలెరో వాహనం పల్టీ ఒకరు :మృతి 8 మందికి గాయాలు

**ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి**
**అదుపుతప్పిన బొలెరో గాయపడిన వారంతా**
**వెంకటాపురంలో ఇంటికి స్లాబ్ వేసి**
**కమలాపురం తిరిగి వెళుతున్న కూలీలు.**

ప్రభాత వార్త వాజేడు


మండల పరిధిలోని మండపాక వద్ద163 జాతీయ రహదారి పై బొలెరో వాహనం అదుపుతప్పి పల్టీ కొట్టడంతో ఒకరు మృతి





చెందగా ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. బొజ్జ యేసు (30) అనే వలస కూలి ప్రమాదంలో మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. వివరాల్లోకెళితే మృతుడు చతిస్గఢ్ కి చెందిన వలస కూలి గా కమలాపురంలో నివాసం ఉంటూ





బిల్డింగులకు స్లాబ్ పనికి వెళుతుంటాడు. అందులో భాగంగా ఆదివారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఓ బిల్డింగ్ కి స్లాబ్ వెయ్యటానికి 15 మంది కూలీలతో జట్టు గా కలిసి పనికి వెళ్లి తిరుగు ప్రయాణంలో బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టడంతో మృతి చెందాడు. ఎనిమిది మంది కూలీలకు తీవ్రగాయాల అవడంతో ఏటూరునాగారం ఏరియా 108 తరలించారు. ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి బొలెరో వాహనం అదుపుతప్పడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. సంఘటనా స్థలానికి వాజేడు ఎస్సై సతీష్ చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## గడ్డిమందు తాగి మహిళ మృతి

పర్వతగిరి, జనవరి 4, ప్రభాతవార్త



గడ్డిమందు తాగి ఓ మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని దౌలత్‌నగర్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే దౌలత్‌నగర్ గ్రామంలోని చీమల పద్మ(40) అనే మహిళా తన భర్తతో తరుచు గొడవలు కాగా మనస్థాపానికి లోనై గత నెల 7వ తేదిన పురుగుల మందు తాగి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిందన్నారు.ఆసుపత్రి నుండి గత నెల 15వ తేదిన డిశ్చార్జి అయి ఇంటికి వచ్చిన అనంతరం మళ్లి వాంతులు అయి అస్వస్థతకు గురికాగా ఎంజీఎంకు తరళించారన్నారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతిచెందినట్లు మృతురాలి కుమార్తె కత్తుల శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

## స్నేహంకోసం ఫౌండేషన్ చేయూత



తరిగొప్పుల, జనవరి 4 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలంలోని సోలిపురం గ్రామానికి చెందిన చెవిటి సిద్ధిరాములు (80) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. తన కూతురు రేణుక 2008-09 10వ తరగతి బ్యాచ్ స్నేహితులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి స్నేహంకోసం ఫౌండేషన్ తరఫున రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా స్నేహంకోసం ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ కుటుంబ పెద్దని కోల్పోవడం బాధాకరమని, ఈ కష్ట సమయంలో స్నేహితురాలు రేణుక ధైర్యంగా ముందుకు సాగాలని మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భూక్య శ్రీను, అంకంరాజు, ఎదునూరి వేణు, సంపత్, రాచకొండ రామకృష్ణ, చెవిటి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పిన్నింటి బాపురెడ్డి ఆర్థికసాయం



బచ్చన్నపేట, జనవరి 4 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం గోపాల్‌నగర్ గ్రామానికి చెందిన బర్రీ క్రాంతి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న చిన్న రామన్‌చర్ల మాజీ సర్పంచ్ బాపురెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం తనవంతు సహాయంగా రూ.5వేలు ఆర్థికసహాయం అందించారు. వారివెంట వార్డు సభ్యులు గాదెపాక దిలీప్, ఐలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు గణపురం నాగేష్, రామగల్ల మధు, బొమ్మ నరింహులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం సర్పంచ్ పుస్తకాలు వితరణ

తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త

కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదినం సందర్భంగా లక్ష్మీపురం సర్పంచ్ ఇనపనూరి అచ్చమ్మ, ఉప సర్పంచ్ బండి బాల శౌరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులను సన్మానించి, పిల్లలకు కావాల్సిన నోట్ పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్‌లు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు.

## అక్రమ ఇసుక మొరం మట్టి దందా చేస్తే కఠిన చర్యలు తప్పవు :.ఎస్సై వంశీకృష్ణ





సంగెం, జనవరి 4, ప్రభాతవార్త

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక మొరం మట్టి దందా చేస్తే కఠిన చర్యలు తప్పవని సంగెం ఎస్సై వంశీకృష్ణ హెచ్చరించారు. సంగెం మండల పరిధిలోని పలు గ్రామాల నుండి ఇతర ప్రాంతాలకు ఇసుక, మొరం, మట్టి దందా అదేవిధంగా ఇతర ప్రాంతాల నుండి సంగెం మండలం తీగరాజుపల్లి మీదుగా గీసుకొండ, చెన్నారావుపేట మండలాల వైపు అక్రమంగా ఇసుక దందా కొనసాగిస్తున్న నేపథ్యంలో సంగెం పిఎస్ సిబ్బంది రోజువారీగా పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఇసుక ట్రాక్టర్లు మొరము, మట్టి, ట్రిప్పర్లు అక్రమంగా ఇతర గ్రామాలకు తరలిస్తున్న క్రమంలో పెట్రోలింగ్ లో ఉన్న పోలీస్ సిబ్బందికి తరచుగా దొరికిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం తీగరాజుపల్లి నుండి గీసుకొండ వైపు మట్టిలోడుతో వెళ్తున్న టిప్పరు సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది అదుపులోకి తీసుకొని పరిశీలించగా డ్రైవర్ వద్ద ఎలాంటి అనుమతులు లేకపోవడంతో టిప్పర్ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి ఎస్ఐకి బైండోవర్ చేశారు. దీనిపై డ్రైవర్ను అదుపులోకి తీసుకొని కోర్టుకు పంపిస్తామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ ఎవరైనా సరే అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక గాని మొరం కానీ మట్టి గాని అక్రమంగా రవాణా చేస్తూ దందా నిర్వహిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన మరోసారి హెచ్చరించారు. ఇందులో ఎలాంటి రాజకీయ జోక్యం చొప్పించవద్దని ఎంత పెద్ద కాంట్రాక్టు అయినా సరే అనుమతులు తీసుకొని చట్టానికి సహకరించాలని అనవసరంగా చిన్న తప్పు చేసి పెద్ద మనసుతో బాధపడవద్దని ఆయన సంక్షిప్తంగా చెప్పారు. పర్మిషన్లు తీసుకోవాలని చెప్పారు. ఇసుక మట్టి వ్యాపారం చేసేవారు తప్పనిసరిగా పర్మిషన్లు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి..

తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి అంటూ తల్లాడ పోలీస్‌లు హెల్మెట్‌తో ర్యాలీ నిర్వహించారు. ఇంఛార్జి ఏసిపి వసుంధర యాదవ్ ఆదేశాల మేరకు తల్లాడ ఎస్సై ఎన్. వెంకట కృష్ణ ఆధ్వర్యంలో పోలీస్‌లు, రాజకీయ నాయకులు, స్టేషన్‌కు వచ్చిన వారితో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేసినప్పుడు అనుకోకుండా ప్రమాదం జరిగితే వారి ప్రాణాలు గాలిలో కలిసినట్లేనని ఎస్సై వాపోయారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్, సిబ్బంది ఆంగోతు శ్రీను, నాయకులు జక్కంపూడి కిషోర్, ఎర్రి నరసింహారావు, కర్నాటి లక్ష్మారెడ్డి, షేక్ ఈసుబ్, బి. కుటుంబరావు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



తరిగొప్పుల, జనవరి 4 ప్రభాతవార్త :

ఉరివేసుకుని ఓవ్యక్తి బలవన్మరణం చెందిన సంఘటన శనివారం తరిగొప్పుల మండలకేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల



ప్రకారం హన్మకొండ జిల్లా మడికొండ గ్రామానికి చెందిన జిట్ట వీరప్రకాష్ (51) తరిగొప్పుల గ్రామ సోలిపూర్‌రోడ్డులో గల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి గత కొంతకాలంగా వ్యవసాయం, పాడి పశువులను పెంచుతూ వాటి ద్వారా జీవనోపాధి పొందుతున్నాడు. కుటుంబ సభ్యులు దైవదర్శనం కోసం వేములవాడ వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం తన భార్య రాజమణి ఇంటికి వచ్చేసరికి వీర ప్రకాష్ విగితాజీవిగా ఉండడంతో బోరున విలపించింది. వీర ప్రకాష్ మృతి చెందడానికి కారణం తెలియాల్సి ఉంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించిన స్నేహితులు



రఘునాథపల్లి, జనవరి 4 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లి గ్రామానికి చెందిన దాసరి బుగ్గయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న దాసరి బుగ్గయ్య క్లాస్మేట్స్ ఆదివారం వారి కుటుంబానికి రూ.17వేలు ఆర్థికసాయంతోపాటు 50కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో తుమ్మ ఆరోగ్యరెడ్డి, పెదగోని రాజు, గీత, ఎండీ.రంజాన్, ఐలేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రియల్టర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు...



**కాటారం, జనవరి 4, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు తాటి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధిలో రియల్టర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకతతో కూడిన సేవలు అందించాలని, ప్రభుత్వం కూడా ఈ రంగానికి పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తాటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమం కోసం అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని, తమ సమస్యలను సానుకూలంగా విన్న మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆవిష్కరణ మహోత్సవంలో అసోసియేషన్ సభ్యులు తిరుపతి, మాధవ్, చెమ్మల సందీప్,చలం గౌడ్, జనార్ధన్ రెడ్డి, మల్యాల శ్రీనివాస్, చీమల సందీప్,ఇతర జిల్లా రియల్ ఎస్టేట్ సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.




# యువతని క్రీడారంగంలో ప్రోత్సహించాలి

### మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరిత...



**మహాదేవపూర్, జనవరి 4, ప్రభాతవార్త** మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత ఆదివారం క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహాదేవపూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంపీఎల్-4 (మహాదేవపూర్ ప్రీమియర్ లీగ్) లో మండలానికి చెందిన యువత ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో అభినందనీయమని అన్నారు. యువతను క్రీడల్లో మరింతగా ప్రోత్సహించాలని అన్నారు. మహాదేవపూర్‌కు చెందిన రెబల్ టీం క్రీడాకారులకు జెర్సీలు అందజేసినట్లు వారు తెలిపారు. క్రీడలతో క్రమశిక్షణ, ఐక్యత, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెబల్ టీం మేనేజ్ మెంట్ సభ్యులు రాజేందర్, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, ఇమ్రాన్, ఆసిఫ్, నరేష్, అయ్యప్ప, లక్ష్మి స్వామి, నిస్కల్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆలిండియా జనరల్ కౌన్సిల్ మెంబర్ గా రాగుల రమేష్.

**చిట్యాల, జనవరి 4 ప్రభాతవార్త :**



సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు జాతీయ జనరల్ కౌన్సిల్ మెంబర్ గా సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో ఐదు రోజులపాటు జాతీయ మహాసభలు జరిగాయి. చివరి రోజు రాబోవు మూడు సంవత్సరాల కాలానికి జాతీయ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి రాగుల రమేష్ జనరల్ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికయ్యారు. జాతీయస్థాయి కౌన్సిల్ మెంబర్ గా ఎన్నిక కావడానికి సహకరించిన వామపక్షాల నాయకులకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. చిట్యాల మండల కేంద్రానికి చెందిన రాగుల రమేష్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ సిఐటియు ఆల్ ఇండియా జనరల్ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నిక కావడం తన బాధ్యతను పెంచాయన్నారు. రాబోవు కాలంలో ఉద్యోగుల, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీలమైన పోరాటాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధానంగా గత 12 సంవత్సరాల కాలంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి యాజమాన్యాలకు అనుకూలంగా ,నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీల కోసం ఉన్నటువంటి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి, జి..రాంజీ స్కీమును తీసుకువచ్చిందని ధ్వజమెత్తారు. దీని ద్వారా గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి విధానాలపై ఐక్య పోరాటాలను నిర్వహిస్తామని పునరుద్ఘాటించారు. నూతనంగా తీసుకువచ్చిన విత్తనా సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ,2025 విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలను 26,000గా నిర్ణయించి అమలు చేయాలని,ప్రభుత్వం రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, ఇందు కోసం ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఉరి వేసుకోని యువకుడి మృతి

**మొగుళ్లపల్లి, జనవరి 4, ప్రభాత వార్త:**

ఫ్యాను ఉరి వేసుకొని యువకుడు మృతిచెందిన సంఘటన భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన మూత రాకేష్ (25) అనే యువకుడు గత కొన్ని సంవత్సరాలుగా ఆటో నడుపుతుండేవాడు.ఈ క్రమంలో మద్యానికి బానిసై ఆరోగ్యం క్షీణించి మతిస్థిమితం సరిగా లేక జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్కు ఉరివేసుకోని మృతిచెందాడు.మృతుడి తండ్రి మూత మొగిలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు...

# మెద్దులగూడెం గ్రామంలో పారిశుద్ధ పనులు ప్రారంభించిన సర్పంచ్

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**



పసర గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ భూక్య సుమలత,ఉపసర్పంచ్ సప్పిడి సంజన అభివృద్ధి దిశగా అడుగులు వేయడం మొదలు పెట్టినారు.ఆదివారం నాడు మొద్దులగూడెం గ్రామంలో గత 12 సంవత్సరాలనుండి పేరుక పోయి ఉన్నటువంటి సైడు కాలువ,మరియు అపరిశుభ్రంగా పడి ఉన్న చెత్త చేదారాన్ని భాద్యతగా తీసుకొని దగ్గరుండి పని చేయిస్తున్న సర్పంచ్,ఉపసర్పంచ్.ఇన్నాళ్లకు మెద్దుల గూడెం గ్రామంలో పారిశుద్ద పనులు ప్రారంభించినందుకు మెద్దుగూడెం గ్రామస్తులు సర్పంచ్,ఉపసర్పంచ్ లకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ప్రతి వాడ తిరిగి చూస్తూ గ్రామంలోని పరిస్థితి నీ గమనించారు. వచ్చే వర్షాకాలం నాటికి మురికి కాలువలో నీళ్లు నిలవకుండా ఉండేందుకు ఇప్పుడే తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది.సర్పంచ్ సుమలత మాట్లాడుతూ,ఎంతో నమ్మకం తో పసా గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిపించినందుకు మీ నమ్మకానికి ఎంతో భాద్యతగా తీసుకుని పని చేస్తూ గ్రామపంచాయతీ నీ అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలతో అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిరి,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనా ట్రైబల్ విద్యార్థులు..

### అభినందించిన ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి

**కాటారం, జనవరి 4, ప్రభాతవార్త**





హ్యాండ్ బాల్ అకాడమీ క్రీడాకారుడు ఈ నెల 25నుండి 27వరకు మహబూబ్ నగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి యు/14 ఇయర్స్ హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్ లో వరంగల్ జట్టు తరుపున కాటారం గురుకులం క్రీడాకారుడు పి. రమేష్ అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి వరంగల్ జిల్లా గోల్డ్ మెడల్ సాధించి అందులో జాతీయ స్థాయికి ఈ నెల 5 నుండి 10వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ జిల్లాలో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. వీరి ఎంపిక పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్ జీఎఫ్ ఐ కార్యదర్శి జైపాల్, పేట సంఘం ప్రెసిడెంట్ శిరంగి రమేష్ తెలిపారు. వీరి ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాం, పీడీ కుడిమేత మహేందర్, పిఈటీ మంతెన శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, ఉపాధ్యాయులు హర్షం వక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# వాహనదారులు జాగ్రత్త..

**మొగుళ్లపల్లి, జనవరి4, ప్రభాత వార్త:**

మండల వాహనదారులకు, నడక మార్గమున వెళ్ళే ప్రయాణీ కులకు రోడ్డు మార్గ మున వెళ్ళే సమయములో దట్టమైన పొగ మంచు కారణంగా ప్రమా దాలు జరిగే అవకాశాలు ఉన్నందున,మొగుళ్ళ పల్లి ఎస్సై బి అశోక్ గారి సూచనలు జారిచేశారు. ముఖ్యంగా దట్టమైన పొగ మంచు మధ్య సురక్షి తంగా డ్రైవ్ చేయడానికి, ఈ క్రింది నియ మాలను పాటించాలి. వాహనాన్ని నెమ్మదిగా నడపాలి, ఫాగ్ లైట్లు ఉపయోగించడం, ప్రమాదకర లైట్లు ఉపయోగించవద్దు. లైన్ మార్కర్లపై మీ దృష్టిని ఉంచడం, ఇతర వాహనాల నుండి దూరం పాటించడం, విండ్ షీల్డ్ పొగ మంచును తొలగించడానికి వెచ్చని ఏ/సి ని ఉపయోగించడం , పొగ మంచులో రోడ్డుపై మీ వాహనాన్ని పార్క్ చేయవద్దు. హెడ్లైట్లను తక్కువ భీమ్ పై ఉంచడం,వంటి సూచనలు పాటించడం వలన ప్రమాదాలు తగ్గించవచ్చు అని తెలిపారు. సాధ్యమైనంత వరకు ప్రయాణానికి దూరంగ ఉండటం మంచిది సూచనలు జారిచేశారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

**మొగుళ్లపల్లి, జనవరి 4, ప్రభాత వార్త:**

ఇందిరమ్మ చీరలతో మహిళలు ఆనందంతో ఉన్నారని మెట్టుపల్లి గ్రామ సర్పంచ్ మంద సుధాకర్ అన్నారు. ఆదివారం మెట్టుపల్లి గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమానికి అయన ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లుడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుమ్మ శోభ, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలను చైతన్యం చేయాలి

## -రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై నాయకులు కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాగోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికలకు నర్సంపేట నియోజకవర్గ నాయకులు సంసిద్ధం కావాలని కోరారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, నర్సంపేట మున్సిపాలిటీకి గత 11 సంవత్సరాలుగా కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది కేంద్ర ప్రభుత్వమేనని, ఇటీవల మున్సిపాలిటీలో విలీనం అయిన గ్రామాలకు అమృత్ పథకం కింద 32 కోట్ల రూపాయలు కూడా కేంద్ర ప్రభుత్వామే కేటాయించింది. నర్సంపేట పట్టణంలో మంజూరు అయిన ప్రభుత్వ మెడికల్ కాలేజీ మరియు హాస్పిటల్ కి ఎన్‌హెచ్‌ఎం పథకం ద్వారా 68 కోట్ల రూపాయలను మంజూరు చేసింది కేంద్ర ప్రభుత్వమేనని, ఇంకా చాలా కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం కానీ సైడ్ డ్రైనేజీ పనులు కానీ, సెంట్రల్ లైటింగ్ గాని ఇంకా చెప్పుకుంటు పోతే చాలా పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారని .మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో 2023 లో పోటీ చేసిన అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు కునమల్లా పృథ్వీ రాజ్, మల్యాల వినయ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ గంగిడి మహేందర్ రెడ్డి ,పొదిల్లా రాంచందర్, శీలం సత్యనారాయణ, బాల్నే జగన్, మాజీ కౌన్సిలర్ వీరన్న ,పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, జిల్లా, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెనిజులా దేశంపై అమెరికా దురాక్రమణ దాడిని ఖండించండి

**నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త**

వెనిజులా దేశంపై అమెరికా దురాక్రమణ దాడిని ఖండించాలని వెరిజులా దేశం పై అమెరికా దాడి నిరసిస్తూ సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు కోరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ వెనిజులా దేశంలో ఉన్న అపారమైన చమురు నిల్వలను దోచుకునే దురుద్దేశంతో యుద్ధోన్మాది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెనిజులాపై దాడి చేసి దేశాధ్యక్షుడు మదురోను నిర్భందించడం అమెరికా సామ్రాజ్యకాంక్షకు నిదర్శనమని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన దుర్మార్గపు దాడిని



ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వామపక్ష నేత మదురో కు ప్రజలంతా అండగా ఉండాలని, వెనిజులా పై దాడి చేసి అక్రమంగా అరెస్టు బందీగా ఉన్న వెనిజులా అధ్యక్షుడు మదురో దంపతులను వెంటనే విడుదల చేయాలని, వెనిజులా దేశం లో ఉన్న చమురు నిలువలపై అమెరికా దోచుకోవడంకోసం కుట్ర చేస్తూ మాదకద్రవ్యాల సరఫరా పేరుతో వెనిజులా దేశం పై తప్పుడు ప్రచారం చేస్తుందని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, ఇప్ప సతీశ్, వజ్జంతీ విజయ, బెంబేలి మలహాల్ రావు, ఎండీ అన్వర్, పెండ్యాల సారయ్య, జినుకల చంద్రమోళి, కొలువుల గోపి నిమ్మలబోయిన రమేష్, తెలకపల్లి లక్ష్మినారాయణ, జగన్నాథం కార్తీక్, వెంకన్న, రాజు, వీరన్న శ్రీకాంత్ నర్సింహ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల దాడిలో ఒకరు.. కుక్కల దాడిలో మరొకరు

## -తీవ్రంగా గాయపడ్డ బాదితులు

**చెన్నారావుపేట, జనవరి 4, ప్రభాతవార్త**

ఓ వైపు కుక్కలు, మరో వైపు కోతుల దాడులతో ఇరువురు చిన్నారులకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో ఆదివారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గొల్లపల్లి తండాకు చెందిన గుగులోతు జ్యోతి సురేష్ దంపతులు చెన్నారావుపేటలోనే ఒకరి ఇంట్లో కిరాయికి ఉంటూ జీవణం సాగిస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో వారి కుమారుడు సాయితేజ ఇంటి భవనంపై గాలి పటం ఎగురవేస్తున్నాడన్నారు. ఈక్రమంలో సమీపంలోని కోతుల గుంపు దాడికి యత్నించిందన్నారు. తప్పించుకునే క్రమంలో బాలుడు ప్రమాదవశాత్తు క్రింద



పడిపోయాడన్నారు. దీంతో కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడన్నారు. కాగా వెంటనే నర్సంపేటలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కాగా కోతుల బెడద నుండి కాపాడేందుకు గ్రామ సర్పంచ్ నివారణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

-కుక్కల దాడిలో మరొకరు...

కుక్కల దాడిలో మరొకరు గాయపడిన సంఘటన మండలంలోని అమీనాబాద్ గ్రామంలో నెలకొంది. గ్రామ పరిధిలోని కొత్తపల్లి కాలనీకి చెందిన సయ్యద్ ఖరీమ్ చిన్న కూతురు సయ్యద్ యాకుబీ సెలవు కావడంతో ఇంటి సమీపంలోనే ఆడుకోసాగిందన్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా కుక్కలు వచ్చి దాడి చేశాయన్నారు. ఈఘటనలో చిన్నారి తీవ్రంగా గాయపడిందన్నారు. వెంటనే నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారన్నారు. కాగా గ్రామాల్లో రోజు రోజుకు కుక్కలు, కోతుల బెడద ఎక్కువ అవుతుండటంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆయా గ్రామపంచాయతీలు స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# నూతన పాలకవర్గాన్ని సన్మానించిన ట్రాన్స్‌కో డైరెక్టర్

**రఘునాథపల్లి, జనవరి 4 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ట్రాన్స్‌కో డైరెక్టర్ గాదె సంపత్‌కుమార్ ఆదివారం నూతన గ్రామసర్పంచ్ డ్యాగాల రాజశేఖర్, ఉప సర్పంచ్ బోనాసి కొంరయ్యతోపాటు వార్డు సభ్యులను



ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గాలి సంపత్‌కుమార్ మాట్లాడుతూ గ్రామఅభివృద్ధికి సహకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్‌కుమార్ సేవలు మరువలేము



**దుగ్గొండి, జనవరి 4, ప్రభాతవార్త**

రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ యూత్ ఫర్ స్వచ్ దుగ్గొండి వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ సేవలను మరువలేమని స్థానిక సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ అన్నారు. మండల కేంద్రంలో రాజ్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలను రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మోడెం విద్యాసాగర్, ఆరెల్లి చందన, రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యాదగిరి సుధాకర్, కొల్లూరి మోహన్‌రావు, యూత్ ఫర్ స్వచ్ దుగ్గొండి కన్వీనర్ అంబీర్ రమేష్, కందిపల్లి శంకర్, సింగతి కార్తీక్, గుండెకారి రవికుమార్, బూర రామకృష్ణ, దండు రాజు, తెప్ప శంకర్, అశోక్, రాజు, దేవేందర్, జెట్టబోయిన రాజు, కక్కెర్ల ప్రమోద్, పెండ్లి సాయివర్ధన్, చెందు, ఎండి.చాంద్‌పాషా, మాలగాని రమేష్, యార శ్రీనివాస్, అఖిల్, దయాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణి



**దుగ్గొండి, జనవరి 4, ప్రభాతవార్త**

మండలంలోని మద్రిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుక్కమూడి సారమ్మ కుటుంబాన్ని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ పరామర్శించి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుంట రాజుకుమార్, ఉపసర్పంచ్ బోయిని రంజిత్, వార్డు మెంబర్ కుక్కమూడి కవిత క్రిష్ణకుమార్, పొన్నాల మైపాల్, అల్లాపురం ప్రదీప్ కుక్కమూడి సాంబయ్య, రాజాలు, రాధారపు స్వామి, గొర్రె నవీన్, మైదం ఐలయ్య, కుక్కమూడి లింగయ్య, రంపీస వినయ్, ఒలిగే నాగరాజు, దేవేందర్, స్వామి, శ్రీనివాస్, అంబీరు రాజేష్, ఇల్లందుల ప్రశాంత్, పాల్గొన్నారు.

## చెన్నారావుపేట సర్పంచ్ దంపతులకు ఘన సన్మానం



**చెన్నారావుపేట, జనవరి 4, ప్రభాతవార్త**

చెన్నారావుపేట గ్రామ నూతన సర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్యరెడ్డి దంపతులను రెడ్డి పరపతి సంఘం ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలోని రెడ్డి రైతు మిత్ర పరపతి సహాయ సహకార సంఘం అలాగే లక్ష్మిరెడ్డి మహిళా పరపతి సంఘం ఆధ్వర్యంలో దంపతులకు బోకే అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో రెడ్డి సంఘం అధ్యక్షులు గోపు శ్రీనివాస్‌రెడ్డితో పాటు మరికొంత మంది మాట్లాడుతూ రెడ్డి కులస్తులు ఎక్కడున్న ఐక్యతను చాటుకోవాలన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం ద్వారా తోడ్పాటును అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపు గోపాల్‌రెడ్డి, గోపు వీరకర్ణాకర్‌రెడ్డి, కంది సాంబరెడ్డి, మన్నెం వీరేందర్‌రెడ్డి, అంద్ర రామ్‌రెడ్డి, ఎడ్ల రాజిరెడ్డి, ఎనగందుల రాజిరెడ్డి, కంది వెంకటరెడ్డి, జున్నుతుల రామ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, జయేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, అశోక్‌రెడ్డి, పత్తి నర్సింహారెడ్డి, పత్తి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# చిలకల గుట్ట పవిత్రత కాపాడటం మన అందరి బాధ్యత

మంత్రి సీతక్క.ఆదివాసీల ఆత్మగౌరవం
అస్తిత్వానికి ప్రతీకగా మేడారం జాతర.
పూజారులు,ఆదివాసి సంఘాలు,అధికారుల సమన్వయంతో
జాతర విజయవంతం చేయాలన్న మంత్రి సీతక్క.





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ఆదివాసీల ఆత్మగౌరవం అస్తిత్వానికి ప్రతీకగా మేడారం జాతర రూపు దిద్దుకుంటుందని , సమ్మక్క దేవత కొలువైన చిలకలగుట్ట పవిత్రతను కాపాడటం మన అందరి బాధ్యత అని, పూజారులు, ఆదివాసి సంఘాలు, అధికారుల సమన్వయంతో జాతర విజయవంతం చేయాలని మంత్రి సీతక్క అన్నారు.మేడారం హరిత హోటల్ లో సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 నిర్వహణపై మేడారం వన దేవతల పూజారులతో , ఆదివాసి సంఘాల నాయకులతో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా లతో కలిసి అభిప్రాయాల సేకరణ సమావేశాన్ని నిర్వహించారు.500 మంది ఆదివాసి సంఘాల యువకులతో ప్రత్యేక బృందం ఏర్పాటు.మంత్రి సీతక్క మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర 2026 విజయవంతం చేయడానికి పూజారుల ఆదివాసి సంఘాల నాయకుల సహకారం ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.జాతర నిర్వహణ పై ఆదివాసి సంఘాల నాయకుల తమ అభిప్రాయాలను తెలుపాలని సూచించారు.వివిధ ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు గిరిజనుల రాజ్యాంగ బద్ధంగా గిరిజనుల హక్కుల ప్రకారం నిర్వహించడానికి ఒక ప్రత్యేక పాలసీని రూపొందించాలని, జాతరకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాటు చేయాలని, భక్తులకు సేవలను అందించడానికి ఆదివాసి సంఘాల 500 యువకులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని,పూర్తిస్థాయిలో శాశ్వత ప్రతిపాదికన ఆదివాసీలతో కూడిన ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. కోట్లాది మంది భక్తుల విశ్వాసమే మేడారం జాతర.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ పూజారుల,ఆదివాసి సంఘాల సలహాలు సూచనలు వారి సమన్వయంతో జాతర విజయవంతం చేస్తామని తెలిపారు. కోట్లాదిమంది భక్తుల విశ్వాసం మేడారం జాతర తరతరాలకు గుర్తుండిపోయేలా ఆలయ ప్రాంగణం రూపుదిద్దుకుంటుందని, సమ్మక్క సారలమ్మ వారసులుగా గిరిజనులకు గుర్తింపు లభిస్తుందని, ఆదివాసి సంఘాలు వారి సభ్యుల వివరాలు అధికారులకు అందించాలని పేర్కొన్నారు. చిలకలగుట్ట నుంచి సమ్మక్క దేవతను తీసుకవచేటప్పుడు ఆదివాసి యువజన సంఘాలు సమన్వయం పాటించాలని , వాలంటరీ సభ్యులకు మహిళలకు ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. జాతర సమయంలో ఇసుక లారీలను పూర్తిగా బంద్ చేయడం జరుగుతుందని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు దర్శనం ఏ విధంగా చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ మనన్ భట్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ఐటీడీఏ ఏ పి ఓ వసంతరావు, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఆదివాసి సంఘాల నాయకులు, ఐటిడిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడవిగన్న ములుగు పోస్టరు ఆవిష్కరించిన మంత్రి సీతక్క

చారిత్రక ములుగు మీద మొదటిసారి పాట చేయడం
అభినందనీయమన్న మంత్రి.జనవరి 8న జరిగే పాట ఆవిష్కరణ
సభను విజయవంతం చేయాలని పిలుపు.




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** చారిత్రక ములుగు నేపథ్యాన్ని గుర్తుచేస్తూ స్థానిక కళాకారులు పాడిన మొట్టమొదటి ములుగు జిల్లా పాట పోస్టర్ను ఈరోజు ములుగులో మంత్రి సీతక్క ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ సాంస్కృతిక పర్యాటక విప్లవ గ్రామీణ నేపథ్యాన్ని తెలియజేస్తూ మన జిల్లా కళాకారులు చేసిన ఈ పాట చాలా బాగుందని, దీనికోసం అందరూ కలిసి ఇంతగానో కష్టపడ్డారని గాయకులను అభినందించారు.పాట పార్టీలను సమాజాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తుంది ప్రజలను చైతన్యం చేస్తుందని ఇలాంటి పాటలను కాపాడుకోవడం ప్రజల బాధ్యతని తెలియజేశారు. ఈనెల 8వ తేదీ గురువారం రోజున జిల్లా కేంద్రంలోని రామాలయం గుడి పక్కన ఉన్న మైదానంలో అడవిగన్న ములుగు పాట ఆవిష్కరణ సభకు ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కళాసంఘం అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న మాట్లాడుతూ ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను చేయడానికి ఉత్సాహంగా ఉన్న కళాకారులను ప్రజలు మేధావులు ఆదరించి కళలను ప్రోత్సహించాలనీ కోరారు.కార్యక్రమానికి హాజరైన వారిలో స్థానిక కళాకారులు రాగుల శంకర్, గోల్కొండ బుచ్చన్న, రేలా కుమార్, ఈశ్వర్ ప్రసాద్, మోతె రమేష్, పత్తిపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ఎల్టీఆర్ చట్టానికి తూట్లు..

మండల కేంద్రంలో అక్రమ నిర్మాణాలు తొలగించాలి...
అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలి...
గొండ్వాన సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్

వెంకటాపురం ప్రభాతవార్త

ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘన చేస్తూ,అక్రమ కట్టడాలు యధేచ్ఛగా జరుగుతున్న అధికారుల స్పందన లేదని గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ ఆరోపించారు.వెంకటాపురం మండల కేంద్రంగా గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న, అధికారులు మాత్రం బెల్లం కొట్టే రాయి వలె పంచాయతీ రెవెన్యూ అధికారుల వ్యవహార శైలి ఉందన్నారు. భారత రాజ్యాంగం (244) ప్రకారంగా 5 వ షెడ్యూల్ ప్రాంతంలో పొందుపరిచిన,ల్యాండ్ ట్రాన్స్ఫర్ రెగ్యులేషన్ 1939 (ఎల్టిఆర్ ) దాని అనుబంధ చట్టాలైన 1/59 1/70 వంటి పటిష్టమైన చట్టాలు ఉన్నప్పటికీ గిరిజన నేతరులు ఆ చట్టాలని ఉల్లంఘిస్తూ,యధేచ్ఛగా ద భూములను క్రయవిక్రయాలు చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన అధికారుల పై మండిపడ్డారు. వెంకటాపురం మండల కేంద్రంలో జరుగుతున్న గిరిజనేతరుల భూముల క్రయవిక్రయాలు,కొత్త నిర్మాణాలు ఆపాలని అధికారులని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పర్శిక్ అనిల్,నవీన్ తదితరులు ఉన్నారు.






## హమాలీ కమ్యూనిటీ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



పంచాయతీ రాజ్ శాఖ ద్వారా సుమారు 11 లక్షల రూపాయలతో జిల్లా కేంద్రంలో నిర్మించిన నూతన హమాలీ కమ్యూనిటీ భవనాన్ని ఆదివారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు హమాలీ సోదరులు పొద్దున్నే వారి పనులను ప్రారంభించుకుని మధ్యాహ్నం సమయంలో భోజనం చేయడానికి చెట్ల కింద, బయట ప్రదేశాల్లో కూర్చుని సేదతీరడం చూసి వారికి ఒక భవనం ఉంటే వారికి అనుకూలంగా ఉంటుందనే ఉద్దేశం తో నూతన భవనం నిర్మించి వారికి అండగా ఉన్నామని రాబోయే రోజుల్లో కూడా వారికి ఎలాంటి అవసరం ఉన్న సహకరిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, పంచాయతీ రాజ్ రాష్ట్ర డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ములుగు హమాలీ సంఘం అధ్యక్షుడు రాజు, తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త.** జిల్లా కలెక్టరేట్లో నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిపాలనా పరమైన కారణాల వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసిన విషయాన్నీ జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ నారాయణ



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జనవరి 4:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రత్యేక శిబిరం ఆరవ రోజులో భాగంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈసం నారాయణ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో పాటు ,సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని , అలాంటివారు అత్యున్నత స్థానాన్ని అధిరోహించగలరని అన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రవితేజ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డెంగ్యూ ,మలేరియా , తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవిచంద్ర ,కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

**బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు నిరాధారణమైనవి.సంధిగారి బస్వయ్య**

బీబీనగర్, జనవరి 4 ప్రభాతవార్త :



శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా అని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సందిగారి బస్వయ్య సవాలు విసిరారు. ఆదివారం మండల పరిధిలోని పడమటి సోమవారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలపై విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆలయ అభివృద్ధి జరిగింది తప్ప బీఆర్ఎస్ హయాంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. బీబీనగర్ నుంచి పడమటి సోమవారం డబల్ రోడ్డు నిర్మాణం త్వరలోనే పూర్తి చేయనున్నట్టు తెలిపారు. ఆలయ అభివృద్ధి దాతల సహకారం, ప్రభుత్వ నిధులతో అంచెలంచలుగా అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. 50 లక్షల సిజిఎఫ్ నిధులతో త్వరలోనే గాలిగోపురం నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సి జి ఎఫ్ రూ.32 లక్షల, దాతల సహకారంతో ఆలయ పునర్ నిర్మాణం పనులు చేపట్టినట్టు తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలు పేర్లు ఇస్తే శిలాఫలకాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఆలయం అభివృద్ధి చెందడం లేదనే వాదనను, బీఆర్ఎస్ నాయకుల అసత్య ఆరోపణలను మానుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల కాలంలో ఆలయ అభివృద్ధికి చేసింది ఏమీ లేదని, దాతల సహకారంతోనే ఆలయం అభివృద్ధి చెందిందన్నారు. గత ప్రభుత్వంలో దాతలు ఇచ్చిన నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. చేసిన పనులకు వచ్చిన నిధులకు పొంతన లేదని విమర్శించారు. ఆలయ అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ చర్చకు సిద్ధంగా ఉందని మా హయాంలో చేసిన అభివృద్ధి పనులను వెల్లడిస్తామన్నారు. ప్రభుత్వం, ఎండోమెంట్ టెక్నికల్ సమస్యలతో పూర్తిస్థాయిలో కమిటీ వేయడంలో సమస్యలు తలెత్తాయని తెలిపారు. త్వరలోనే ఆలయానికి పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని డబల్ రోడ్డు నిర్మాణానికి గత ఎంపీపీ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పుకున్న ఒక్క అడుగు ముందుకు కూడా సాగలేదని త్వరలోనే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి డబుల్ రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయం గతంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగింది తప్ప ఏనాడు కూడా ఆలయ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిన దాఖలాలు లేవని అన్నారు. ఆలయం అభివృద్ధి ఒకేసారి జరగదని దశలవారీగా ఆలయం అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. గతంలో దాతలు ఇచ్చిన విరాళాల పేర్లు ఎక్కడ పెట్టకపోవడం వల్లనే దాతలు ముందుకు రావడం లేదని తెలిపారు. గతంలో దాతలు ఇచ్చిన విరాళాల వివరాలు తెలిపినచో వారి పేర్లు లతో బోర్డు లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ సందిగారి బసవయ్య, కమిటీ సభ్యులు ఆలేటి బాలరామ్, నడికుడి వెంకటేశ్, మాజీ ఆలయ చైర్మన్లు యర్రబోతు శ్రీనివాస్ రావు, బొమ్మగోని బసవయ్య, ఆల్వ వీర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆల్వ రామకృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలేటి రామ్ కొండల్, నాయకులు వాకిటి యాదిరెడ్డి, సందిగారి రవి శేఖర్, ఎలిమినేటి కిషోర్ రెడ్డి, కుంభం సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నీ కలిసిన బుర్రి బాలచందర్

బీబీనగర్ జనవరి 4 ప్రభాతవార్త:



నూతన సంవత్సర సందర్భంగా ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేంద్ర రెడ్డి లను మండలంలోని పడమటి సోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సేవ దళ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బుర్రి బాలచందర్ గౌడ్ ఆదివారం వారి నివాస గృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. 2026 నూతన సంవత్సరంలో భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గాంధీభవన్ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలను పూడ్చివేసిన ఆటో యూనియన్ సభ్యులు

రామన్నపేట, జనవరి 4 ప్రభాతవార్త



మండలంలోని ఎన్నారం గ్రామంలో ఉన్న అమ్మనబోలు రోడ్డులోని ప్రమాదకరమైన గుంతలను శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం మట్టి పోసి పూడ్చి తాత్కాలిక మరమ్మతులను చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు తుర్కపల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ మోకాళ్ళ లోతు గుంతలు ఉండడం మూలంగా ఆటోలను సక్రమంగా నడపలేకపోతున్నామని, ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాత్కాలిక మరమ్మత్తులను స్వయంగా డ్రైవర్లము కలిసి చేశామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే గుంతలను పూడ్చి శాశ్వత పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బూడిద ఎల్లయ్య, బొంగు బిక్షపతి, నరసింహ, బొక్కొనిగూడెం నరసింహ, యాదాసు నరసింహ, మంద సంజీ తదితరులున్నారు.

## గొరిగే నరసింహ మరణం హమాలీ సంఘానికి తీరని లోటు

రామన్నపేట, జనవరి 4 ప్రభాతవార్త

రామన్నపేట పట్టణ మాజీ ఎం.పి.టీ.సీ, ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా ఉపాధ్యక్షులు, సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే నరసింహ మర్ణం హమాలీ సంఘానికి తీరనిలోటని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. ఆదివారం రామన్నపేట లో మండల కేంద్రంలో జరిగిన గొరిగే నర్సింహ దశదినకర్మలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబానికి చెందిన నరసింహ గత 30 సంవత్సరాలుగా సివిల్ సప్లై కార్పొరేషన్ లో హమాలిగా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ హమాలీ సంఘం నాయకునిగా పనిచేస్తూ అనేక పోరాటాలు నిర్వహించారని, రామన్నపేటలో ఎంపీటీసీగా ప్రజలకు సేవలు అందించి అందరి మన్ననలను పొందారని ఆయన అన్నారు. గొరిగే నరసింహ మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం కార్యదర్శి ఊట్కూరి నరసింహ, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బత్తుల సత్యం, ప్రధాన కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు వల్లె శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, గొరిగే శంకరయ్య, పురుగుల రవి, స్వామి, అంజయ్య, పురుగుల శ్రీను, రవి, మహేష్, రమేష్, జీడయ్య, నగేష్, బాలరాజు ఉప్పలయ్య హమాలీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో పలువురు చేరిక



బీబీనగర్, జనవరి 4 ప్రభాతవార్త

:మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో రాయరావుపేట కాంగ్రెస్ సర్పంచ్ రెబల్ అభ్యర్థి నాశబోయిన సాయి ముదిరాజ్ , రెండో వార్డ్ సభ్యులు బొర్ర వెంకటేష్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, సీపీఎం పార్టీకి చెందిన నాయకులు50 మంది నాయకులు, బిఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ యస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, చినాల వెంకటేష్ యాదవ్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుమన్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ బైక్ ఢీకొని ఇద్దరు యువకులు మృతి

వలిగొండ జనవరి 4 ప్రభాతవార్త :



లారీ బైక్ ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని నరసాపురం ఆవాస గ్రామం బోరబండ గూడ వద్ద వలిగొండ తొర్రూర్ రోడ్డుపై చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామానికి చెందిన కుక్కల సాయికిరణ్ (19), దాచారం గ్రామానికి చెందిన బోళ్ల దీక్షిత్ (21) ఇద్దరు స్నేహితులు తమ పల్సర్ బైక్ గిలీ07బిత9040పై భువనగిరికి వెళ్లి తిరిగి వస్తుండగా ఇసుప రాడ్ల లోడ్ తో వస్తున్న లారీగిలీ02గిత7312 ఢీ కొనడంతో లారీ వెనుక టైర్ల క్రింద ఇద్దరు యువకులు పడి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలిసిన ఎస్సై యుగంధర్ గౌడ్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని కృతదేహాలను రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుని తండ్రి కుక్కల యాదగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, జనవరి 4 ప్రభాతవార్త:

మండలంలోని గూడూరు గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన కౌడె బిక్షపతి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తమ వంతు సాయంగా 10,000/ రూపాయల ఆర్థిక సాయం అందజేసిన గూడూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ , ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ పాలకవర్గం సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భాష బోయిన బాల ప్రసాద్, రామిడి కుమార్ రెడ్డి, అంకర్ల శ్రీనివాస్ ముదిరాజ్, దొనకొండ శ్రీరాములు, బింగి సంజయ్ కుమార్,తుర్పు నూరి అశ్విని బాలరాజ్ గౌడ్, దంతూర్ రాణి శ్రీనివాస్ గౌడ్, కసగోని అరుణ సత్యం గౌడ్, బింగి లావణ్య రమేష్ పాల్గొన్నారు

## మెగా క్రీడోత్సవాన్ని విజయవంతం చేయాలి

చిట్యాల, జనవరి 4, ప్రభాతవార్త

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు సంసత్ కే మహోత్సవ్ సమావేశాన్ని ఆదివారం చిట్యాల లో నిర్వహించారు. ప్రధానమంత్రి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ మండల, తక్షణమే యార్డును తొలగించాలని లేనట్లయితే పార్టీ ఆధ్వర్యంలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులు సేవాభావంతో రాణించాలి

**హన్మకొండ బ్యూరో.జనవరి 4(ప్రభాతవార్త)**

కక్షలు కార్పణ్యాలకు తావివ్వకుండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన పద్మశాలి ప్రజా ప్రతినిధులు సేవాభావంతో పనిచేసి రాణించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పిలుపు నిచ్చారు.పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్,పద్మశాలి డాక్టర్స్ అసోసియేషన్,పద్మశాలి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ సంయుక్తంగా ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను 'విక్టరీస్ ఫెలిసిటేషన్' నిర్వహించారు.హంటర్ రోడ్ లోని వేద బంక్వేట్ హాల్ జరిగిన ఈ కార్యక్రమానికి పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు శ్రీ వన్నాల శ్రీరాములు లు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ సాంబారి సమ్మారావు,అఖిల భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గుండు ప్రభాకర్,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి నరెంద్ర కుమార్ లు పాల్గొన్నారు పద్మశాలి గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులకు పద్మశాలి ఉద్యోగుల సంఘం అండ దండలు అందిస్తామని, అందరు సక్రమ మార్గంలో పనిచేయాలని పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈద్



వెంకటేశ్వర్లు కోరారు.పద్మశాలీలు రాజకీయాల్లో కనువిప్పు తెచ్చుకోవాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ వన్నాల నరేందర్ కోరారు.సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి,మెండు రవిందర్,వల్లాల వెంకట రమణ,పద్మశాలి డాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్,పద్మశాలి విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మంత్రి సతీష్ కుమార్,రామా రవిందర్,పోస్టల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొద్దుల వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు.ఇంకా ఈ కార్యక్రమంలో పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్ ప్రతినిధులు చెరుకు వేణుప్రసాద్,బండారి ప్రమోద్ కుమార్,దాసరి ధనుంజయ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్ కోశాధికారి,తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం నేత స్వాగతోపన్యాసం చేశారు.




## దామెర మండల కేంద్రంలో యూరియా కొరత



**జనవరి 5,ప్రభాత వార్త,**

దామెర మండలం :దామెర మండల కేంద్రం లో ఉదయం 5గంటల నుండే రైతులు యూరియా కోసం హక సెంటర్ ముందు బారులు తీరారు.రాష్టంలో విపరీతమైన యూరియా కొరత వల్ల రైతులూ సరైన సమయానికి పంటలకు వేసులోలేని పరిస్థితి కనబడుతుంది. ఈ రబీ సీజన్లో ఐనా యూరియా కష్టాలు తీరుతాయి అనుకున్న రైతులకు గడ్డు కాలమే కనిపిస్తుంది. ప్రస్తుత దామెర మండల రైతులు ప్రధాన పంటగా మొక్కజొన్న, వరి సాగుచేస్తున్నారు కావున యూరియా కొరత లేకుండా చూడాలని వ్యవసాయ అధికారులను రైతులు వేడుకుంటున్నారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

**భీమదేవరపల్లి: జనవరి 4 (ప్రభాతవార్త)**



కొత్తకొండ నుండి ముల్కనూర్ వెళ్లే రహదారి పక్కన మిషన్ భగీరథ పైప్ లైన్ వాల్ నుండి నీరు వృధా పోతున్నాయి. ప్రజలకు నీళ్లు అందించే సౌకర్యం ఉన్న నీరు రోడ్డుపై పారుతుంది. మిషన్ భగీరథ పైపులైను ఎవరూ పట్టించుకోకవడంతో వృధాగా నీరు ఏరులై పారింది. ఈ భగీరథ పైపుల నుండి ఉవ్వెత్తున ఎగిసిపడే నీటిని చూసి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి ఈ లీకేజీని మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఫిర్యాదు పెట్టెలో వచ్చిన మొదటి సమస్యను తీర్చిన కమరిపేట సర్పంచ్



**ధర్మసాగర్ జనవరి 4 (ప్రభాతవార్త )**

:కమ్మరిపేట గ్రామ పంచాయతీ ఫిర్యాదు పెట్టె లో వచ్చిన మొదటి సమస్యను తాను సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి కమ్మరిపేట బైపాస్ రోడ్డు మరమ్మతులను కమ్మరిపేట సర్పంచ్ జోడుమంతల కిరణ్ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సూర్యనారాయణ వార్డు సభ్యులు కార్యదర్శి సౌజన్య తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా కేతిరి లక్ష్మారెడ్డి

**భీమదేవరపల్లి: జనవరి 4 (ప్రభాతవార్త)**



మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన ఏకగ్రీవ సర్పంచ్ కేతిరి లక్ష్మారెడ్డిని సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షునిగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గద్ద కుమారస్వామి, బోయినీ మహేష్ , గజ్జెల సృజన,గుగులోతు పూర్ణిమ, ప్రధాన కార్యదర్శిగా శిక ప్రదీప్ ,సంయుక్త కార్యదర్శిగా నేతుల మోహన్ ,కార్యదర్శులుగా బొల్లంపల్లి అజయ్ కుమార్, కొర్ర గోపాల్ ,వంగ తిరుమల, మండల రజిత, కోశాధికారిగా డప్పు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గడ్డం సుజాత, వూరడి భారతి, గూడేల్లి కల్పన, భూక్య సునీత, ముద్దసాని మమత, సిద్దమల్ల రమ, మేకల వెంకన్న ,బొల్లి మానస,గోపగాని తిరుపతి గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలను సమిష్టి కృషితో ప్రగతి పథంలో భీమదేవరపల్లి మండలాన్ని అభివృద్ధిలో ముందు ఉండేవిధంగా ముందుంటానని పిలుపునిచ్చారు. తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సర్పంచ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి తో పాటు నూతన కార్యవర్గాన్ని పలువురు శాలువాలతో సన్మానించారు .ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య ,మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగురి రాజు, మంగ రామచంద్రం, ఆదరి రవీందర్ ,ఊస కోయిల ప్రకాష్, డబ్బా శంకర్, పిడిశెట్టి కనకయ్య కంకల సమ్మయ్య , మాడుగుల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జింకురాం తండాలో చీరల పంపిణీ చేసిన సర్పంచ్

**రాయపర్తి (ప్రభాతవార్త)**

పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు.ఇందిరమ్మ చీరలనూ గ్రామస్తులకు పంపిణీ చేసినా జింకురాం ్నతడా సర్పంచ్ సునీత శ్రీనివాస్ గారు ఈరోజు రాయపర్తి మండలం, జింకురాం తండా గ్రామంలోని డ్వాక్రా గ్రూపుల మహిళలకు,గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరలనూ పంపిణీ చేసిన. జింకురాం తండా సర్పంచ్ గూగులోతు సునీత శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో.. ఉప సర్పంచ్ భూక్య సర్వన్ మరియు వార్డు మెంబర్లు గుగులోతు శ్రీను గూగులోతు మైబు, లకావత్ సురేష్,భూక్య జ్యోతి మాలోతు సునీత స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డి టి ఓ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

**హసన్ పర్తి, జనవరి 4, ప్రభాతవార్త.**

హసన్ పర్తి మండలంలోని చింతగట్టు క్యాంపు సమీపంలో గల డిటిఓ కార్యాలయం ఆవరణంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని హసన్ పర్తి ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. అబ్బయ్య ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో ఆటో డ్రైవర్స్, బస్సు డ్రైవర్స్, లారీ డ్రైవర్స్ లకు ముఖ్యంగా కంటి పరీక్షలు నిర్వహించి సుమారు 60 మందికి కంటి అద్దాలను ఉచితంగా అందించడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ రాం భార్గవ్ తెలిపాడు. అంతేకాకుండా అనేక రకాల వ్యక్తులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి వారికే తగిన సూచనలు చేశారు. డీటీవో వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 75 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితి విషయాలను తెలియపరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ భార్గవ్ మాట్లాడుతూ డ్రైవింగ్ వృత్తిలో ఉన్న ప్రతివారు ప్రతి మూడు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు నిర్వహించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తద్వారా తమ కుటుంబాన్ని కాకుండా ఇతరుల కుటుంబాలను రక్షి ంచిన వారు అవుతారని సూచించాడు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, కిషోర్ బాబు లు మాట్లాడుతూ రోడ్లపై వాహనాలు నడుపుతున్నప్పుడు తగు జాగ్రత్తలతో పాటు తమ ఆరోగ్య పరిస్థితులను చూసుకోవలసిన బాధ్యత డ్రైవర్ల పై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, డాక్టర్ జి. మల్లారెడ్డి, డాక్టర్ కె .సతీష్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కీర్తి విద్య, బండి శ్రావ్య లతోపాటు వైద్య సిబ్బంది సూపర్వైజర్, నర్సింగ్ ఆఫీసర్స్ లలిత, కల్పన, సువర్ణ, హెల్త్ అసిస్టెంట్ కే .సంతోష్, జె .నగేష్, ఎండి మోసిన్ లతోపాటు 108 సిబ్బంది పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎల్కతుర్తి సీఐ

**భీమదేవరపల్లి: జనవరి 4 (ప్రభాతవార్త)**

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి సంక్రాంతి జాతర ఏర్పాట్లను పులి రమేష్ పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలవకుండా వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాల ను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం భారీ బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రణాళిక తయారు చేశామని తెలిపారు. సీఐ తో ముల్కనూర్ ఎస్సై రాజు, వంగర ఎస్సై దివ్య, ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఆలయ సిబ్బంది ,పూజలు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

<u>*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :*</u>

కేంద్రంలో నరేంద్రమోడీ.. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి అన్నారు.ఆదివారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్‌హౌస్‌లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కె.యు. 12వ మహాసభ బి.బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కాంపాటీ పృథ్వి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని సమీక్షించి, అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని తెలిపారు. పాలకులు విద్యరంగంలో ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాల ప్రయోజనాలే ధ్యేయంగా సంస్కరణలు తీసుకవస్తూ పేద వర్గాలకు విద్యను దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలకుల విధానాల ఫలితంగా హైస్కూల్ స్థాయి నుండి విశ్వవిద్యాలయాల వరకు ప్రభుత్వ విద్యారంగం అనేక సమస్యలతో సతమతమవుతూ సంక్షోభంలో కూరుకు పోతున్నదని ఆవేదన



వ్యక్తంచేశారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్రలకు పాల్పడుతున్నాడని అన్నారు. ప్రభుత్వాలు విద్యారంగానికి సరిపడ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం విద్యార్థులంతా సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పి.డి.ఎస్.యు.పూర్వ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ సమాజ మార్పు కోసం జరిగే పోరాటాల్లో విద్యార్థులు క్రియాశీలక పాత్ర పోషించాలని, సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకోవాలని, ప్రజాస్వామ్య ,లౌకిక, మానవీయ విలువలు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. భారత జాతీయోద్యమంలో అసమాన పోరాట త్యాగాలు చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల పోరాట స్ఫూర్తిని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మహాసభ ప్రారంభానికి ముందు పి.డి.ఎస్ .యు. జెండాను కె.యు. అధ్యక్షులు బి.బాలకృష్ణ ఆవిష్కరించారు. విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ కేయూ ప్రధాన కార్యదర్శి వి.కావ్య సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా మహాసభ రెండు నిమిషాలు మౌనం పాటించింది. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, రాష్ట్ర నాయకులు బి.అజయ్, పి.అనూష, కె.యు. ఉపాధ్యక్షులు గణేష్, వంశీ, సహాయ కార్యదర్శులు లోకేష్, కోశాధికారి సంగీత తదితరులు ప్రసంగించారు. అనంతరం 17 మందితో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# విజయవంతంగా ముగిసిన తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్

**క్రీడోత్సవాలు ప్రథమ ద్వితీయ స్థానాల్లో వరంగల్ కరీంనగర్ జట్లు**

<u>*ప్రభాతవార్త సుబేదారి:*</u>

ఆదివారం రోజు హనుమకొండ జెఎన్ఎస్ గ్రౌండ్స్ లో దయాకర్ మెమోరియల్ బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం విజయవంతంగా జరిగింది ఈ ముగింపు కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ వివి రమణ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు ఈ టోర్నమెంట్లో ప్రథమ స్థానము వరంగల్



ద్వితీయ స్థానము కరీంనగర్ తృతీయ స్థానం ఖమ్మం స్థానము హనుమ కొండ ఐదవ స్థానం ఆదిలాబాద్ జట్లు విజయం సాధించాయి విజయం సాధించిన జట్లకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది కార్యక్రమంలో వివి రమణ మాట్లాడుతూ దయాకర్ మెమోరియల్ టోర్నమెంట్ ను నిర్వహించిన వెటరన్ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి టోర్నమెంట్లు వినియోగించుకొని క్రీడాకారులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సెక్రెటరీ బేర వీరన్న అధ్యక్షులు రవీందర్ కుమార్ బెడ్ రూమ్ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ చీఫ్ పాట్రన్ వీనస్ జ్యువలరీ అధినేత రవిచంద్ర అధ్యక్షులు ఎర్రగట్టు స్వామి ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ప్రసాద్ రావు కొమరారెడ్డి సీనియర్ క్రీడాకారులు కాంగ్రెస్ నేత గుండేటి నరేంద్ర కుమార్ తోపాటు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ బాధ్యులు ఈశ్వర్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి అయోధ్య చీఫ్ రెఫరీ రామకృష్ణారెడ్డి తోపాటు సీనియర్ క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని విజయవంతం చేశారు

# కొత్తకొండ సమ్మక్క సారలమ్మ చైర్మన్ లక్ష్మణ్ నాయక్

<u>*భీమదేవరపల్లి: జనవరి 4 (ప్రభాతవార్త)*</u>

మండలంలో కొత్తకొండ గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ గా గుగులోతు లక్ష్మణ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ జాతర లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతర ఏర్పాట్లు చేస్తానని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ , కొత్తకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులకు నూతన చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిడిశెట్టి కనకయ్య పూదరి రవీందర్, కంకల సమ్మయ్య, దుడల సంపత్, సిద్ధమల్ల కృష్ణ పాల్గొన్నారు.




# వెనుజులాపై అమెరికా దురాక్రమణ దారుణం

**ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

<u>*వరంగల్ సిటి జనవరి4 ప్రభాతవార్త*</u>

స్వతంత్ర దేశమైన వెనుజులా పై అమెరికా దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు మదురోను, ఆయన భార్యను బంధించి న్యూయార్క్ తీసుకురావడం దారుణమని,ప్రపంచ శాంతి కోరుకునే ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలని ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు.అదివారం ఎం సి




పి ఐ (యు) నగర కమిటీ ఆధ్వర్యంలో వెనిజుల పై అమెరికా నియంతృత్వ దాడిని ఖండిస్తూ వెనిజులా ప్రజలకు అండగా హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా గాదగోని రవి మాట్లాడారు.లాటిన్ అమెరికా దేశాలపై పెత్తనం చెలాయించేందుకు,దేశాల సంపదను కొల్లగొట్టడానికి ప్రయత్నిస్తుందని అన్నారు.వెనుజులా దేశంలో లభ్యమయ్యే చమురు బంగారం సహజ సంపదను తమ ఆధీనంలో తీసుకురావడానికి దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడైన మదురోను ఆయన భార్యను అత్యంత కిరాతకంగా బంధించి న్యూయార్క్ తీసుకురావడం ప్రజాస్వామ్యానికి ప్రపంచ శాంతికి గొడ్డలి పెట్టు లాంటిదని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రపంచ దేశాలు వెనుజుల కు అండగా నిలబడాలని,మోడీ ప్రభుత్వ సైతం వెనుజులా ప్రజలను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, నగర కార్యదర్శి మాలోత్ సాగర్ ,జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి,కన్నం వెంకన్న,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి, ఓదెలు,మహమ్మద్ మహబూబ్ బాషా,గోవర్ధన్ రాజు,మల్లికార్జున్, ప్రత్యూష,నర్సయ్య, ప్రభాకర్,దాసు తదితరులు పాల్గొన్నారు.

# సెలవు రోజు వ్యవసాయ శాఖ సేవలు

**యూరియా కూపన్ లు పంపిణీ చేసిన ఏవో విజ్ఞాన్.**

<u>*వరంగల్ సిటీ జనవరి4 ప్రభాతవా*</u>

యూూరియా బస్తాల కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను అరికట్టాలని సంకల్పంతో వ్యవసాయ శాఖ అధికారులు వారాంతపు సెలవులను సైతం లెక్కచేయకుండా ప్రత్యేక ప్రణాళికలతో గ్రామాల్లో యూరియా కూపన్ లను అందించారు. వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశానుసారం ఆదివారం ఖిలా వరంగల్ మండలం,దూపకుంట,స్తంభం పెల్లి వివిధ గ్రామాల్లో వ్యవసాయ అధికారి విజ్ఞాన్ ఆధ్వర్యంలో ఏఈఓ చంద్రకాంత్ యూరియా బస్తాలకు కూపన్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ ,జిల్లా అధికారి పుష్ప,ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధికారులు సౌజన్య,పిఎసిఎస్ సీఈవో క్రాంతి,కంప్యూటర్ ఆపరేటర్ అఖిల్,పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ తోటకూరి నర్సయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి ఎమ్మెల్యే నాయిని

<u>*జనవరి 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*</u>

ఆంధ్రజ్యోతి (ఏబీఎన్) ఆధ్వర్యంలో హనుమకొండ కేడిసి కాలేజ్ మైదానంలో నిర్వహించిన రంగవల్లుల పోటీల ముగింపు కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి గార్లు ఆయనతో కలిసి హాజరయ్యారు. ఈ రంగవల్లుల పోటీలను ఉదయం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె, అల్లుడు నాయిని శ్రీగోధ విష్ణు వర్ధన్ రెడ్డి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద గారితో కలిసి ప్రారంభించారు. ముగింపు కార్యక్రమంలో మహిళలు, యువతులు రూపొందించిన రంగవల్లులను ముఖ్య అతిథులు పరిశీలించారు. కళాత్మకత, సంప్రదాయ విలువలు, సృజనాత్మకతను ప్రామాణికంగా తీసుకుని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను విజేతలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రంగవల్లులు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకలని అన్నారు. మహిళల సృజనాత్మకతను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి సానుకూల సందేశాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షి ంచారు. అలాగే, గతంలో వరంగల్ నుంచి పలువురు పార్లమెంట్ సభ్యులు ఉన్నప్పటికీ, ప్రస్తుతం వరంగల్ జిల్లా అభ్యున్నతి కోసం పార్లమెంట్ వేదికపై తన గళాన్ని బలంగా వినిపించిన కడియం కావ్య ని ఎమ్మెల్యే ప్రశంసించారు. సమాజంలో పత్రిక ధర్మాన్ని తమ దైన రీతిలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిస్తున్న ఆంధ్రజ్యోతి పత్రిక యాజమాన్యాన్ని వరంగల్ జిల్లా బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్,సీనియర్ నాయకులు లక్ష్మా రెడ్డి, ఆంధ్రజ్యోతి వరంగల్ మేనేజర్ రఘుపతి రావు, బ్యూరో చీఫ్ తడుక రాజ్ నారాయణ, ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



# వసతిగృహాల్లో మౌళికవసతులు విద్యాప్రమాణాలు మెరుగుపర్చాలి

**-జాతీయ ఎస్టీకమిషన్ సభ్యులు**

**జాటోతు హుస్సేన్‌నాయక్**





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : వసతి గృహాల్లో మౌళిక వసతులతోపాటు విద్యాప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ సూచించారు. జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని గిరిజన సంక్షేమ బాలుర వసతిగృహాన్ని జాతీయ ఎస్‌టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్శన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా వసతి గృహంలో ఉన్న విద్యార్థుల వసతి సదుపాయాలు, భోజనఏర్పాట్లు, విద్యా వాతావరణం, ఆరోగ్య సదుపాయాలు, భద్రత, పారిశుధ్య పరిస్థితులు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్నదానిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటుతో హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేయాలని, వసతి గృహాల్లో మౌళిక వసతులు, విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్‌స్టేషన్ ఆర్డీవో, ఏసీపీ, డీటీడీఓ, డీఎస్‌సీడీఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, అలాగే సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## రోడ్డుభద్రత మసోత్సవాల్లో హెల్మెట్ ధరించడంపై అవగాహన



జనగామటౌన్, జనవరి 4 ప్రభాతవార్త : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఆదివారం జనగామ జిల్లా రవాణాశాఖ వారి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంపట్ల రోడ్డుప్రమాదాల్లో చాలావరకు తలకు తీవ్రగాయాలతోనే దుర్మరణం చెందారని, హెల్మెట్ ధరించడంపట్ల ప్రమాదాల బారినపడినాకూడా ప్రాణాలతో బయటపడవచ్చనని వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎంవిఐ మహేష్; శ్వేత, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలు పూర్తిగా విస్మరించిన జిల్లా విద్యాశాఖ

**- టీఎస్‌యుటీఎఫ్ రాష్ట కార్యదర్శి**

**కానుగంటి రంజిత్‌కుమార్**




జనగామటౌన్, జనవరి 4 ప్రభాతవార్త : సావిత్రిబాయి పూలేజయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని ప్రజా ప్రతినిధులను, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులను, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఆహ్వానించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ జనగామ జిల్లా విద్యాశాఖ వాటిని పూర్తిగా విస్మరించిందని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ ఆరోపించారు. ఆదివారం జరిగిన టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి హాజరైన రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు గానీ, ఉపాధ్యాయ సంఘాలకు గానీ ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ఉత్తమ మహిళా ఉపాధ్యాయుల జాబితాను ప్రకటించకుండా, కేవలం ఆఫీస్ సిబ్బందితోనే కార్యక్రమం నిర్వహించడం వెనుక ఉన్న ఉద్దేశాన్ని జిల్లా విద్యాశాఖ వెల్లడించాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న వేలాదిమంది మహిళా ఉపాధ్యాయులను ఈ కార్యక్రమం నుంచి దూరంపెట్టడం అన్యాయమని, ఇది మహిళా ఉపాధ్యాయుల గౌరవానికి భంగం కలిగించే చర్య అన్నారు. మహిళా ఉపాధ్యాయుల గౌరవార్థం జరగాల్సిన కార్యక్రమాన్ని గోప్యంగా, పరిమితంగా నిర్వహించడం ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధమని పేర్కొన్నారు. దీనిని టీఎస్ యూటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తోందని, జిల్లా విద్యాశాఖ వెంటనే దీనిపై స్పష్టత ఇవ్వడంతోపాటు భవిష్యత్తులో పారదర్శకంగా, అందరికీ సమాచారం ఇచ్చి కార్యక్రమాలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.చంద్రశేఖర్ రావు, వెంకటేష్ మదూరి, ఎఫ్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర డైరెక్టర్ ఏ.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మంగు జయప్రకాశ్, హేమలత, కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు కే.శ్రీనివాస్, ఎ.యాదవ రెడ్డి, ఎం.కృష్ణమూర్తి, నిరంజని వేంకటేశ్వర్లు, జి.కృష్ణ, వసంత నాయక్, ఎం.శ్రీనివాస్, ఎం.చైతన్య పాల్గొన్నారు.

## తాగునీరు పైప్‌లైన్ పనులు ప్రారంభం



తరిగొప్పుల, జనవరి 4 ప్రభాతవార్త : తరిగొప్పుల మండలపరిధిలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో సర్పంచ్ కావటి సుధాకర్ ప్రజల త్రాగునీరు సౌకర్యంకోసం ఆదివారం పైప్‌లైన్ పనులు మొదలుపెట్టారు. సర్పంచ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సర్పంచ్‌గా గెలిపించిన గ్రామప్రజలకోసం ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలు నెరవేరుస్తానని, అందులో భాగంగానే ఊరగుట్ట కింద త్రాగునీటి కోసం పైప్‌లైన్ పనులు ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పరశురాములు, ఖాత సందీప్, విజయలక్ష్మీ, వార్డ్ మెంబర్ పరశురాములు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గంకోసం దరఖాస్తుల స్వీకరణ



జనగామటౌన్, జనవరి 4 ప్రభాతవార్త : జిల్లా కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి కమిటీని నియమించే ప్రక్రియలో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలోని ఎన్ఎంఆర్ గార్డెన్స్‌లో జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఆదివారం సమీక్ష సమావేశం ఏర్పాటుచేశారు. సమావేశానికి కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశానుసారం అబ్జర్వర్స్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి బైకని లింగంయాదవ్ హాజరయ్యారు. ఈసందర్భంగా జనగామ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం నుండి ముఖ్య నాయకుల నుండి వచ్చిన అధిక సంఖ్యలో ఉన్న అప్లికేషన్లను వారికి అందజేశారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు మెడ శ్రీనివాస్, గాదెపాక రాంచందర్, వంగల కళ్యాణి, వేముల్ల పద్మ, తోటసత్యం, బొట్ల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్‌రెడ్డి, జక్కుల వేణుమాధవ్ వివిధ గ్రామాల కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో నీటిసమస్య లేకుండా చూస్తా



బచ్చన్నపేట, జనవరి 4 ప్రభాతవార్త : గ్రామంలో నీటిసమస్య లేకుండా చూస్తానని సాల్వాపూర్ సర్పంచ్ మిద్దెల శ్రీధర్‌గౌడ్ అన్నారు. సర్పంచ్ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం సాల్వాపూర్ గ్రామ సర్పంచ్ మిద్దెల శ్రీధర్ గౌడ్ సాల్వాపూర్ గ్రామంలో 7వ వార్డులో తన స్వంత ఖర్చులతో బోర్‌వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిద్దెల శ్రీధర్‌గౌడ్, ఉపసర్పంచ్ వల్లూరి కిష్టయ్య, వార్డ్ మెంబర్స్ నిమ్మల రాజు, వల్లూరి బాను, బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కీసరి పోచయ్య, నడిగొట్టు శ్రీకాంత్, వల్లూరి కుమార్, పరమేష్, సిద్దులు, నాగరాజు, అనిల్, నరేష్, కిష్టయ్య, లింగం, బాలయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం



రఘునాథపల్లి, జనవరి 4 ప్రభాతవార్త : రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు లోనే సోమాజి తల్లి రాంబాయి ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన జీడికంటి రాజ్‌కుమార్ తల్లి చంద్రమ్మ ఇటీవల మరణించడంతో చంద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడంతోపాటు అశ్వరావుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి దాసరి అనిత భర్త దాసరి బుగ్గయ్య ఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, గ్రామాల సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెనిజులా సార్వభౌమత్వంపై ప్రజాస్వామ్య ముసుగులో ప్రత్యక్ష దాడి

**నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త**

వెనిజులా దేశ అధ్యక్షుడు మధురోని అరెస్టు చేయడాన్ని, వెనుజులాపై యునైటెడ్ స్టేట్స్ యొక్క సైనిక దూకుడు బెదిరింపులను అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య(తి।నీదీజూ) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనిజులా అధ్యక్షుడు మధురో దంపతులపై అమెరికా అక్రమ చర్యలు ఖండించాలని, ప్రపంచాన్ని తన ఆధిపత్యంలో ఉంచుకోవాలనే లక్ష్యంతో అమెరికా అనుసరిస్తున్న సామ్రాజ్యవాద విదేశీ విధానం మరోసారి బహిరంగమైందని, వెనిజులా ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నుకున్న అధ్యక్షుడు నికోలాస్ మధురోను మరియు అతని సతీమణిని అక్రమంగా అరెస్టు చేయడం అనేది కేవలం ఒక దేశంపై దాడి మాత్రమే కాదు అని, అంతర్జాతీయ రాజకీయ వ్యవస్థపై, సార్వభౌమత్వ సూత్రాలపై చేసిన బహిరంగ దాడి అని అన్నారు. ఐక్యరాజ్యసమితి చార్టర్ ప్రకారం ప్రతి దేశానికి తన రాజకీయ వ్యవస్థను, ప్రభుత్వాన్ని నిర్ణయించుకునే హక్కు ఉందని, కానీ అమెరికా



తనను తాను "ప్రపంచ పోలీస్"గా ప్రకటించుకుని, తనకు నచ్చని ప్రభుత్వాలను కూల్చడం, ఆ దేశాలపై ఆంక్షలు విధించడం, నాయకులను నేరస్తులుగా ముద్రవేయడం వంటి చర్యలకు పాల్పడుతోందని. ఇది నియమాల ఆధారిత అంతర్జాతీయ వ్యవస్థను అమెరికానే ధ్వంసం చేస్తున్న దుష్ట రాజకీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. లాటిన్ అమెరికా దేశాలపై అమెరికా జోక్యం కొత్తదేమి కాదని, చిలీ నుంచి క్యూబా వరకు, లిబియా నుంచి ఇరాన్ వరకు – సహజ వనరులు, చమురు, భౌగోళిక ప్రాధాన్యత ఉన్న దేశాలపై ఆధిపత్యం కోసం అమెరికా సృష్టించిన రాజకీయ అస్థిరత చరిత్ర ప్రపంచానికి తెలిసిందేనని, వెనిజులాపై జరుగుతున్న ఈ అక్రమ అరెస్టు కూడా ఆ వనరుల రాజకీయాలలో భాగమే అన్నారు. ఒక దేశాధ్యక్షుడిని, అతని కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని అంతర్జాతీయ చట్టాలను పక్కన పెట్టి చర్యలు తీసుకోవడం రాష్ట్రాధికారం అనే మూలసూత్రానికే సవాల్ గా మారిందని, రేపు ఇది ఏ దేశానికైనా వర్తించవచ్చు అని, అందుకే ఇది వెనిజులా సమస్య మాత్రమే కాదు – ప్రపంచంలోని అన్ని స్వతంత్ర దేశాలకు సంబంధించిన హెచ్చరిక భావించాలని, ప్రపంచంలో బహుళ ధ్రువాల దిశగా రాజకీయాలు మారుతున్న ఈ సమయంలో, అమెరికా చేస్తున్న ఇలాంటి చర్యలు యుద్ధపు మానసికతను మళ్లీ రుద్దే ప్రయత్నంగా కనిపిస్తున్నాయని, ఇది అంతర్జాతీయ శాంతికి, దేశాల మధ్య సహకారానికి ప్రమాదకరం అని అన్నారు. మధురో దంపతులపై చేపట్టిన అక్రమ చర్యలను వెంటనే ఉపసంహరించు కోవాలని, వెనిజులా సార్వభౌమత్వాన్ని గౌరవించాలని, ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ సంస్థలు అమెరికా దౌర్జన్యంపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని, ప్రపంచ ప్రజాస్వామ్యాన్ని నిజంగా నమ్మే దేశాలు, ప్రజాసంఘాలు, విద్యార్థులు, యువత ఈ సామ్రాజ్యవాద రాజకీయాలకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలవాల్సిన సమయం ఇదని, అంతర్జాతీయ న్యాయం – సామ్రాజ్యవాదానికి లోబడకూడద అన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త**

టీఎస్ యుటిఎఫ్ నర్సంపేట మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన మహాసభలో టీఎస్ యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నర్సంపేట మండల శాఖ అధ్యక్షులుగా ఎండి రాయబోస్, ప్రధాన కార్యదర్శిగా పి కుమారస్వామి, కోశాధికారిగా బి అర్జున్ సాగర్, ఉపాధ్యక్షులుగా హర్జియా, మహిళా ఉపాధ్యక్షులుగా ఏ చంద్రకళ, మండల కార్యవర్గ సభ్యులుగా ఈ చంద్రశేఖర్, ఎస్ రమేష్, ఎం శ్రావణ్,, వి రాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభ పరిశీలకులుగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు రోజురోజుకు పెండింగ్లో పేరుకుపోతున్నాయని





ఎంతో కాలంగా ఉపాధ్యాయ లోకం నిరీక్షిస్తున్న పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు పెండింగ్ లో ఉన్న డిఎ లన్నింటినీ, ఇతర బిల్లులను సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఏ ప్రొఫెషన్ లో లేని విధంగా సుదీర్ఘకాలం విద్యా బోధన సేవలను అందిస్తున్న ఉపాధ్యాయులను టెట్ పేరుతో వేధించడం తగదని బోధన అనుభవాన్ని వంచించడమే అవుతుందని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ సమస్య పట్ల సానుకూల వైఖరి తో పరిశీలించి త్వరితగతిన సర్వీస్ టీచర్స్ కు టెట్ నిబంధన రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహతో టీఎస్ యుటిఎఫ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని ఉపాధ్యాయుల శ్రేయస్సే పరమావిధిగా ఉద్యమాలను నిర్మించి ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ సభ్యులు కార్యవర్గం పాల్గొన్నారు మండల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నర్సంపేట టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ముందుంటుందని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలియజేశారు

# కోతుల బెడదనీ నివారించాలి

**నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త**

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడదని నివారించాలని కోతుల బెడద వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల నుండి ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో కోతుల సమస్యతో గడిచిన 10 సంవత్సరాలనుండి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడంలో మున్సిపాలిటీ అధికారులు ఎలాంటి చొరవ చూపిన పరిస్థితి లేదని అన్నారు, ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు ప్రతి ఇల్లు కూతురు సమస్యలతో బాధపడుతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. ఇండ్లలో నిత్యవసర వస్తువులకు రక్షణ లేకుండా పోయిందని రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు కోతులు అడ్డు రావడం వలన కాళ్ళు చేతులు విరిగి అంగవైకల్యానికి గురవుతున్నారని లక్షలాది



రూపాయలు హాస్పిటల్లో ఖర్చులు చేయాల్సి వస్తుందని అన్నారు. రైతులు తమ పంట పొలాలు వేసిన పంటలు కోతుల వలన తీవ్రంగా నష్టపోతున్నారనీ అన్నారు, రోడ్డుపైకి నిత్యవసర సరుకుల కోసం షాప్ వద్దకు వస్తే ఇంటికి వెళ్లే వరకు గ్యారెంటీ లేదని ప్రతిరోజు ఏదో ఒక మూలన కోతుల దాడులకు గురై గాయాల పాలవుతున్నారు. ఇళ్లల్లో జొరబడి ఇంట్లో ఉన్న సామాన్లు ధ్వంసం చేస్తు విలువైన వస్తువులను పగలకొడుతున్నాయని అన్నారు. మున్సిపాలిటీ అధికారులు కుక్కలు కోతులు పట్టించి అడవి ప్రాంతంలో విడిచిపెట్టే పరిస్థితి ఉండేది కానీ గత పది సంవత్సరాలుగా ఈ సమస్య తీవ్రమవుతున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి కుక్కలు కోతుల పరిష్కారానికి మున్సిపాలిటీలో బడ్జెట్ కేటాయించి వాటిని పట్టించి అడవి ప్రాంతంలో తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు , ఎండీ ఫరీదా, వజ్జంతీ విజయ, కలకోట అనిల్, ఇప్ప సతీశ్, కొలువుల గోపి, నిమ్మలబోయిన రమేష్ , తెలకపల్లి లక్ష్మి నారాయణ, ఎడ్ల శివకుమార్, ఎడ్ల బేబీ, అలువాల బాబు, , లక్క రాజు, బైరపాటి రమేశ్, కోట సురేష్, మద్దెల నాగరాజు, పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్రమాదవశాత్తు గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు గీతకార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రాజుపేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తడక శ్రీనివాస్ గౌడ్ (49) ప్రమాదవశాత్తు తాడి చెట్టు పై నుండి జారి పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. తడక శ్రీనివాస్ గౌడ్ గీత వృత్తిలో భాగంగా శుక్రవారం సాయంత్రం కల్లు గీసేందుకు వెళ్లారు. సుమారు 6 గంటల సమయంలో తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారడంతో ఒక్కసారిగా కింద పడ్డారు. ఈ ఘటన సమయంలో చీకటి కావడంతో చెట్టు దగ్గర పడి ఉన్నా శ్రీనివాసును కొంత సమయం వరకు ఎవరు గమనించలేదు అనంతరం గ్రామానికి చెందిన ఓ మహిళ తనను గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకొని గీత కార్మికుడిని నర్సంపేట అమ్మ హాస్పిటల్ కు తరలించారు. శనివారం గీత కార్మికుల్ని పరిశీలించిన వైద్యులు తొంటి విరిగినట్లు నిర్ధేశించి, ఆపరేషన్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వైద్య ఖర్చు, ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

## విద్యార్థులు సంకల్పబలం పెంచుకోవాలి



**నర్సంపేట,జనవరి 4, ప్రభాతవార్త**

విద్యాభివృద్ధికి లక్ష్యసిద్ధికి తాగు సంకల్పబలం పెంచుకోవాలని సైకాలాజిస్ట్, మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు. ఆదివారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన సామజిక సంస్కార విద్యావికాస ప్రేరణ కార్యక్రమానికి దామోదర్ ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి జీవన నైపుణ్యాలు, స్వీయ నియంత్రణ ఎంతో అవసరమని అన్నారు. పేదవర్గాలనుంచి వచ్చిన వారంతా ఉన్నంత స్థితికి ఎదగాలనే ఆలోచనలు చేస్తూ అందుకనుగుణమైన కార్యాచరణతో కృషి చేస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదట సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్ మాట్లాతూ విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు పెద్దలపట్ల గౌరవభావం కలిగివుండాలని అన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ పి. సంపత్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సత్యనారాయణ, కుమార్ రెడ్డి ళాశాల, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శనిగరం సురేందర్, లెక్చరర్స్ బాబు, కన్యాకుమారి జె. ఎలీషా,ఎం. సురేందర్, అజారుద్దీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పౌష్టికాహారం పంపిణీ

**నల్లబెల్లి, జనవరి 4,ప్రభాతవార్త**



గర్భిణీలకు, బాలింతలకు, బాలలకు బాలామృతంతో పాటు పౌష్టికాహారం ,దుస్తులను సర్పంచ్ కర్దూరి అనిత శ్రీనివాస్ పంపిణీ చేశారు. శనివారం మండలంలోని గుండ్లపహాడ్ గ్రామం అంగన్వాడి కేంద్రంలో బాలలకు ,బాలింతలకు, గర్భిణీలకు అంగన్వాడి టీచర్ కడారి విజయ ఆధ్వర్యంలో పౌష్టికాహారం ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఊరటి మోనిక, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# ఎస్సీ,బీసీ గర్ల్స్ హాస్టల్ సందర్శించిన గండ్ర దంపతులు

**భూపాలపల్లి, జనవరి 04, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని ఎస్సీ బీసీ బాలికల వసతి గృహాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు హాస్టల్ పరిసరాలను, విద్యార్థినులు బస చేసే గదులను, వంట గదిని మరియు డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత గురించి, మెనూ పాటిస్తున్నారా లేదా అనే విషయాలపై సిబ్బందిని ఆరా తీశారు. అనంతరం వారు విద్యార్థినుల తో ముఖాముఖి మాట్లాడి, హాస్టల్‌లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, విద్యుత్ సరఫరా మరియు ఇతర కనీస వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వాటర్ హీటర్ రిపేరు చేసి విద్యార్థినులకు వేడి నీటి వసతి ఏర్పాటు చేయాలని హాస్టల్ వార్డెన్ కి ఫోన్లో వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజుల క్రితం ఎస్సీ హాస్టల్లో ఒక్క సంఘటన జరిగింది. డిగ్రీ చదువుతున్న విద్యార్థిని హాస్టల్ వార్డెన్ విచక్షణా రహితంగా కొట్టడం ఈ విషయం బయటికి రావడంతో వార్డెన్ ను సస్పెండ్ చేయడం జరిగింది. అసలు ఇక్కడ ఏమి జరుగుతుందో తెలుసుకోవడం కొరకు ఇక్కడికి రావడం జరిగింది. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నపుడు విద్యార్థిని విద్యార్థులకు కావాల్సి న సదుపాయాలను కల్పించడం జరిగింది. అన్ని వసతులు బాగున్నప్పటికి నిర్వహణ లోపం కనపడుతుంది. మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదు.




ఇప్పటికైనా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెనూ ప్రకారం మంచి ఆహారాన్ని అందించాలి. విద్యార్థినులకు వరుసగా సెలవులు ఇవ్వవద్దు. నిర్వహణ లోపం లేకుండా చూడాలి. అదేవిదంగా ఇక్కడ పనిచేస్తున్న 4 వ క్లాస్ ఉద్యోగులకు తొమ్మిది నెలల నుండి జీతాలు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వారికి ప్రతి నెల ఒక్కటో తారీఖునా ఇవ్వాలని అదే విదంగా విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ గారు నెలల్లో కనీసం ఒక్కరోజు అయిన హాస్టల్స్ తనిఖీ చేయాలని ఈ సందర్భంగా కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్ నాయకులు గండ్ర హరీష్ రెడ్డి సేగ్గం సిద్దు పాల్గొన్నారు

# జయశంకర్ వార్త

## మానవత్వం చాటుకున్న ఎస్సై దాసరి సుధాకర్.

**టేకుమట్ల జనవరి 4 ప్రభాతవార్త:**



టేకుమట్ల మండలంలోని ఆపదలో ఉన్న ప్రజలకు నేనున్నానని భరోసా కల్పించిన ఎస్సై దాసరి సుధాకర్. టేకుమట్ల మండలంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి కొండ్ర తిరుపతి పూరి గుడిసె ఇటీవల షార్ట్ సర్క్యూట్తో పూర్తిగా కాలిపోవడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై దాసరి సుధాకర్. కొండ్ర తిరుపతి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసి నేనున్నానని తిరుపతి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ఏ గ్రామానికి చెందిన ప్రజలైన ఆపదలో ఉండి నిరుపేద కుటుంబానికి చెందిన వారైతే అండగా ఉంటానని ఎస్ఐ భరోసా కల్పించారు. ఇట్టి విషయంపై మండల ప్రజలు ఎస్సైని అభినందించారు.

# అందని సర్వే వేతనాలు..

**సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి సంవత్సరం దాటిన, రాని సర్వే డబ్బులు ..**

**అధికారుల చుట్టూ తిరుగుతున్న సిబ్బంది**



**మొగుళ్లపల్లి, జనవరి 04, ప్రభాత వార్త:** తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణనను గతేడాది నవంబర్లో ప్రారంభించి డిసెంబర్ వరకు పూర్తి చేసింది. సర్వే లో పాల్గొని విజయవంతం అవడానికి కృషి చేసిన డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎన్యుమ రేటర్లు, సూపర్వై జర్లకు మాత్రం ఇప్పటి వరకు గౌరవ వేతనం అంద లేదు. దీంతో వారంతా సంబంధిత అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. సర్వేలో భాగంగా మొదటి మూడు రోజులు వివిధ శాఖల ప్రభుత్వ, ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ తిరుగుతూ స్టిక్కర్లు అంటించి కుటుంబాలను గుర్తించారు. అనంతరం ప్రతీ కుటుంబాన్ని కలుస్తూ 75 రకాల ప్రశ్నలకు సమా ధానాలు సేకరించి సర్వే చేశారు. సంబంధిత వివ రాలను ఆన్లైన్లో నిక్షిప్తం చేయడానికి డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకున్నారు. జిల్లావ్యాప్తం గా 12 మండలాలు, ఒక మున్సిపాలిటీ పరిధిలోనీ డేటా ఎంట్రీకి ప్రభుత్వ ఆపరేటర్లతో పాటు, ఒప్పం ద, పొరుగు సేవల ఉద్యోగులను, కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న నిరుద్యోగ యువతను సైతం వినియోగించుకున్నారు. ఒక్కో ఎన్యుమరేటరకు రూ.10వేలు, సూపర్వైజర్ కు రూ.12వేలు, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఒక కుటుంబం డేటా ఎంట్రీ చేసి నందుకు రూ.30 పారితోషికం చెల్లిస్తామని అధికారులు తెలిపారు. సర్వే పూర్తి కాగానే గౌరవ వేతనం సొమ్మును కలెక్టర్ ఖాతాకు జమ చేసి, సం బంధిత సిబ్బందికి అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయితే పది నెలలవుతున్నా దానికి అతీగతీ లేకుండా పోయింది. గతంలోనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల డీపీఓల ఖాతాలకు రూ.102.99 కోట్లు జమ చేసినట్లు ఉత్తర్వులు సైతం విడుదల చేశారని, ఆ డబ్బులు ఏమయ్యా యని వారు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన వేతనలు చెల్లించాలని కోరుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సర్వేలో 616 మంది ఆపరేటర్లు, 881 ఎన్యుమరేటర్లు, 102 మంది సూపర్వైజర్లు సర్వేలో పాల్గొన్నారు...



**ఇబ్బంది పడుతున్నాం..**

**శిరీష, ప్రైవేట్ డాటా ఎంట్రీ ఆపరేటర్.**

సమగ్ర కుటుంబ సర్వేలో వచ్చిన డాటాను ఆన్ లైన్ ఎంటర్ చేశా. కానీ ఇప్పటివరకు డబ్బులు రాలేదు. చాలా ఇబ్బందులు పడుతున్నాం. ప్రభు త్వం స్పందించి వెంటనే డబ్బులు విడుదల చేయాలి .

## పట్టణ ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి, జనవరి04, ప్రభాతవార్త** భూపాలపల్లి పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీ, మంజూరునగర్లో రూ.10 కోట్లతో ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ బ్యాలెన్స్ పనులు మరియు ఆడిటోరియం బ్యాలెన్స్ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూపాలపల్లి నియోజకవర్గంను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. సదరు గుత్తేదారు పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.

## ఎమ్మెల్యే ను కలిసిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు.

**చిట్యాల, జనవరి 4 ప్రభాతవార్త:**



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో కలిశారు. శాలువాలతో ఘనంగా సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట యూత్ నాయకులు బొమ్మ కిరణ్, గోల్కొండ నాగరాజు, కట్ల మహేష్, రాంబాబు, రాజు, చిరంజీవి, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## పద్మశాలీలంతా అన్ని రంగాల్లో రాణించాలి

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి.**

**సర్పంచ్ తౌటం లక్ష్మీకి ఘన సన్మానం.**

**చిట్యాల, జనవరి 4 ప్రభాతవార్త:** పద్మశాలి కులస్తులంతా అన్ని రంగాలలో రాణించాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో జిల్లా పద్మశాలి డాక్టర్స్ అసోసియేషన్, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మాన వేదిక ను నిర్వహించారు. పద్మశాలి సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను ప్రోత్సహిస్తూ ఘనంగా సన్మానించారు. చిట్యాల సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య, వార్డు సభ్యుడు తౌటం నవీన్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రాబోయే పురపాలక, ఎంపీటీసీ జెడ్పిటిసిల ఎన్నికల్లో పద్మశాలీలు ఐక్యంగా ఉంటూ కుల సంఘాల అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ జెడ్పి చైర్పర్సన్ సాంబార్ సాంబరావు, అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండు రాజశేఖర్, వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, టీం బాయ్ టీవీ సీఈవో వేముల సదానందం, వరంగల్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెసిడెంట్ మెండు రవీందర్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరపాటి రమేష్, రాధిక పద్మశాలి కుల సంఘం నాయకులు , నూతన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కోర్టు న్యాయవాది.

**చిట్యాల, జనవరి 4 ప్రభాతవార్త:** మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన అడ్వకేట్ జగదీశ్వర్, తల్లి గంగిశెట్టి భాగ్యలక్ష్మి ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ న్యాయవాది బోట్ల సుధాకర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు . భాగ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బార్ అసోసియేషన్ భూపాలపల్లి ప్రెసిడెంట్ వి శ్రీనివాస్ చారి, లాయర్లు పంచగిరి బిక్షపతి, లింగంపల్లి విష్ణు, తదితరులు ఉన్నారు.



# గార్లకు సాగునీరు అందించని కెనాల్ నిర్మాణం రద్దు చేయాలి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

గార్ల,జనవరి4,ప్రభాతవార్త:

గార్ల మండలానికి చుక్క సాగునీరు అందించని కెనాల్ నిర్మాణాన్ని రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదిఆవరం స్థానిక మంగపతిరావు భవన్‌లో ఇమ్మడి గోవింద్ అధ్యక్షతన జరిగిన మండలపార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ నుండి జల దోపిడి చేయడమే ప్రజా ప్రభుత్వ విధానామా అన్ని ప్రశ్నించారు. గార్ల రైతులు పూర్తిగా వర్షాధార పంటలపైనే ఆధారపడి జీవిస్తారన్నారు. చిన్న,సన్నకారు రైతులు భూములు కోల్పోయే విధంగా మంత్రులు ఇష్టానుసారంగా కెనాల్ నిర్మాణం జీవో98 తీసుకరావడం ఎంతవరకు సమంజసం అన్నారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అలంకార ప్రాయంగా నిర్మించి ఉన్న మార్చురి గదిని వెంటనే వినియోగంలోకి తేవాలని, హాస్పిటల్‌లో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని, రైతులకు



యూరియా కొరత లేకుండా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి సత్యవతి, వెంకటేశ్వర్లు, వీరస్వామి, నాగమణి, ఈశ్వర్‌లింగం, రమ, మౌనిక, సత్యం, బాబు, మౌలానా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడదకు చెక్ పెట్టేలా..

### -కొండముచ్చు వేశాధారణతో కొత్తపేట సర్పంచ్

-గ్రామంలో పలువురు హర్షం

బయ్యారం,జనవరి4,ప్రభాతవార్త:

మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో ప్రజలను ఇబ్బందులు పెడుతున్న కోతుల బెడదను అరికట్టేందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ వినూత్నంగా కొండముచ్చు వేశాధారణతో నివారణ కార్యక్రమం చేపట్టారు. ఆదివారం సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ అలీ ఆధ్వర్యంలో ప్రజలు బృందాలుగా ఏర్పడి కోతులను తరిమి కొట్టేందుకు కొండముచ్చు వేషాధారణలో యువకులు వేషం వేసుకొని దీపావళి టపాసులు పేలుస్తూ, డబ్బు వాయిస్తూ, కర్రలు పట్టుకొని కోతులను తరిమే కార్యక్రమం



ప్రారంభించారు. దీనిపై గ్రామంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులను తొలగించడమే తమ మొదటి ప్రాధాన్యత అని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావి వీరభద్రరావు, సురేష్, రాంబాబు, యాకయ్య, శ్రీనివాస్, సతీష్, సుక్కయ్య, కిషన్, పంచాయతీ సిబ్బంది సైదులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ విగ్రహ నిర్మాణ భూమిపూజ



గార్ల,జనవరి4,ప్రభాతవార్త:

గార్ల మండలపరిధిలోని పోచారం గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపోచారం గ్రామంలో ఏర్పాటు చేయనున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో సర్పంచ్ బాదావత్ రమ్యనాగార్జున పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భూమి పూజ చేసి అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ పూనుకోవడం అభినందనీయమని సర్పంచ్ రమ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సైదయ్య, ఉప సర్పంచ్ బయ్య సురేష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు స్వప్ననవీన్, నాగరాజు గ్రామస్థులు పాల్గొన్నారు.

### -సభ్యులకు టీషర్టుల వితరణ:

గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులకు అదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు బత్తిని రామనాథం తన తండ్రి ఎల్లయ్య జ్ఞాపకార్ధం సభ్యులకు టీషర్టులు పంపిణీ చేశారు.

## ఘనంగా లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి

మహబూబాబాద్ టౌన్,జనవరి4,ప్రభాతవార్త:



మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం లూయిస్ బ్రెయిలీ 217వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ హాజరైయ్యారు. అంధత్వం ఉన్నవారికి చీకిటిని అవకాశంగా, అభ్యసనాన్ని స్వేచ్ఛగా మార్చిన దార్శనికుడిని మేము గౌరవిస్తామని, అతని విప్లవాత్మక ఆవిష్కరణ ఆరు సాధారణ చుక్కలను జ్ఞానం, గౌరవం, స్వాతంత్ర్యం యొక్క శక్తివంతమైన భాషగా మార్చిందని, ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందికి విద్య, సమాన అవకాశాలకు తలుపులు తెరిచిందని తెలిపారు. జీవన విధానాన్ని మెరుగుపరిచే దిశగా మరిన్ని సంక్షేమ చర్యలను తీసుకెళ్లేందుకు అధికారివర్గం కట్టుబడి ఉన్నట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి సబిత, జూనియర్ అసిస్టెంట్ హరీష్, బిక్షపతి, శాఖ సిబ్బంది, అంధులు పాల్గొన్నారు.

## సిపిఎం భూపోరాట కేంద్రానికి సీతారాం ఏచూరి పేరు నామకరణ

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి4,ప్రభాతవార్త:

మహబూబాబాద్ పట్టణంలోని కురవి రోడ్‌లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలు వేసుకున్న గుడిసెల నిర్మాణానికై చేస్తున్న భూపోరాట కేంద్రానికి సిపిఎం పార్టీ జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి పేరు నామకరణం చేసినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం సీతారాంనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ పోరాట కేంద్రం నాడు రజాకార్ల మీద తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఎలా అయితే నిర్వహించే అదే స్ఫూర్తితో భూ బకాసురులు భూ కబ్జాదారుల నుండి ఎర్రజెండా పక్షాన, పేద బడుగు బలహీన వర్గాల పోరాటాలను నిర్వహించి ఉద్యమ ఊపిరిగా పోరాటాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, రావుల రాజు, చీపిరి యాకన్న, భగ్యమ్మ, రజాక్, వెంకన్న, శ్రీనివాస్, వెంకన్న, సుధాకర్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న పెద్దినేని దంపతులు

బయ్యారం,జనవరి4,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంభిక సహిత మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో 19 మంది స్వాములు మాలలు ధరించి 40రోజులు భక్తితో పూజలు నిర్వహించి ఆదివారం ఇరుముడి మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దినేని వెంకటేశ్వం౼రావు, బేబీ దంపతులు హాజరై స్వాములకు పూలమాలల వేసి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో కనకయ్య, వార్డు సభ్యులు సరోజిన, సరిత, స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు సొసైటి కేంద్రంలో రైతుల నమోదుపై అవగాహన

బయ్యారం,జనవరి4,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ రైతులకు తెలంగాణ రాష్ట్ర రైతుల నమోదు, యూరియా పంపిణీ విధానం, ప్రస్తుతం ఉన్న యూరియా అందుబాటు స్థితిపై అవగాహన కల్పించే కార్యక్రమం పీఏసీఎస్ ఉప్పలపాడు కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల ప్రత్యేక అధికారి ఏ.శ్రీనివాసరావు రైతుల నమోదు ప్రాముఖ్యత, దాని ద్వారా ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలవడం, వ్యవసాయ సేవలు సమర్ధవంతంగా అందడం వంటి అంశాలను రైతులకు వివరించారు. అలాగే యూరియా పంపిణీ విధానం, సిఫారసు చేసిన మోతాదుల ప్రకారం యూరియా వినియోగంపై మండల వ్యవసాయ అదికారి కే.రాజు రైతులకు అవగాహన కల్పించారు. జిల్లాలో యూరియా సరిపడా నిల్వాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అవసరానికి అనుగుణంగా సకాలంలో సరఫరా చేయబడుతుందని రైతులకు భరోసా ఇచ్చారు. అనవసర నిల్వాలు చేసుకోకుండా సముచితంగా ఎరువులు వినియోగిచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఏఈవోలు పాల్గొన్నారు.

## భాధిత కుటుంబానికి పరామర్శ

బయ్యారం,జనవరి4,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలో కంపసాటి సోమమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా ఆదివారం వారి కుటుంబాన్ని హైద్రాబాద్ శేర్‌లింగంపల్లి మాజీ కార్పోరేటర్ నీలం రవీందర్, బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్‌రెడ్డి, ఇతర మిత్ర బృందం పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి కుమారులు మల్లికార్జున్, మధుసూదన్‌యాదవ్ లకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్‌కు చెందిన అథ్లెటిక్స్ కోచ్ శ్రీనివాస్, మహేష్‌రెడ్డి, మల్లిఖార్జున్, లింగయ్య, రామారావు, విరాంజనేయులు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా శిబిరం విజయవంతం

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా ఆదివారం రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించినట్లు హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు అన్నారు. ఈ శిబిరంలో ప్రభుత్వ కంటి వైద్యులు బొరగాల చొక్కయ్య వారికి కంటి పరీక్షలు నిర్వహించి పలు



సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలను నివారించడానికి స్పష్టమైన కంటి చూపు యొక్క ప్రాముఖ్యత అవసరమన్నారు. అందువల్ల డ్రైవర్లు తరచుగా తమ కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని, అశ్రద్ధ చేస్తే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కంటి చూపు లోపం వల్ల అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అందువల్ల రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మత్తు పదార్థాలు, నిద్రలేమి వల్ల కంటి చూపు పై పడే ప్రభావం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డు సురేష్, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్యులు ప్రజా ప్రతినిధులుగా రాణించాలి....

### -- జిల్లా అధ్యక్షుడు

*వీణవంక, ప్రభాత వార్త:*

ఆర్య వైశ్యులు రాజకీయాల్లో కొనసాగుతూ ప్రజా ప్రతినిధులుగా రాణించాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కన్న కృష్ణ అన్నారు. శనివారం వీణవంక మండల కేంద్రములో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు, ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ రామిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికల్లో సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన మండలంలోని గంగారం గ్రామానికి చెందిన ఆర్యవైశ్య కులస్తురాలైన తనకు సంధ్య, సందీప్ లను జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంఘం, వాసవి క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడితో పాటు సంఘ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా ఆర్య వైశ్యులు ప్రజా ప్రతినిధులగా పోటీ చేస్తే విభేదాలు విడనాడి, గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ గా గెలుపొందిన సంధ్య, సందీప్ ఒకే కుటుంబంగా ఉండి గెలుపొందడం జిల్లా ఆర్య వైశ్యులకు గర్వ కారణమన్నారు. అనంతరం ఇంటర్ నేషనల్ వాసవి క్లబ్, వనిత, వాసవి, క్వీన్స్, వనిత క్లబ్ ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. అధ్యక్షులుగా అల్లెంకి రమేష్, రామిడి విజయ లక్ష్మి, ప్రధాన కార్యదర్శులుగా అల్లెంకి సాంబ మూర్తి, రామిడి మాధవి, కోశాధికారులుగా చందా రవీందర్, మంచాల ఉమాదేవిగా ఎన్నికకాబడ్డారు. అనంతరం గంగారం సర్పంచ్ సంధ్య ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ పరిపాలన విభాగపు ఉపాధ్యక్షుడు సిరిపురం రాజేష్, జిల్లా గవర్నర్ పుల్లూరి బాలమోహన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## నిన్న జరిగిన సర్పంచుల ఎన్నికల్లో ఓట్లు వేశాం...

### -- రేపు జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓట్లు వేస్తాం...

### -- బోగస్ ఓటర్లు...

### -- అధికారుల నిర్లక్ష్యం

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక వ్యక్తికి ఒకే ఓటు అన్న సిద్ధాంతాన్ని ఎన్నికల కమీషన్ ప్రతిష్టాత్మకంగా తీసుకోని అమలు చేస్తున్నప్పటికి కింది స్థాయిలో స్థానిక అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక వ్యక్తి పలు చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడంతో అటు పట్టణాలలో... ఇటు గ్రామాలలో పలుమార్లు ఓటు వినియోగించుకుంటున్నారు. దీని వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పడుతుండడంతో కొందరు అసమర్ధ నాయకులు ఎన్నికవుతున్నారు. దీని పై పలువురు ఫిర్యాదులు చేసినా నేటికి పట్టించుకున్న నాధుడే కరువైన సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో ఫిర్యాదులు వెల్లివెత్తున్నాయి. జమ్మికుంట మున్సిపల్ ఓటరు జాబితాలో



భారీగా బోగస్ ఓట్లు ఉన్నాయని కంకణాల రమాదేవి అధికారులకు ఫిర్యాదు చేశారు. 28వ వార్డులో ఓ ఇంటి యజమానులకు తెలియకుండానే 14 కొత్త పేర్లు చేర్చారని, ఒకే వార్డులో సుమారు 180కి పైగా అక్రమ ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల వారికి నిబంధనలకు విరుద్ధంగా మున్సిపాలిటీలో ఓటు హక్కు కల్పించారని మండిపడ్డారు. చత్తీస్‌ఘడ్, బీహార్, మహారాష్ట్ర లాంటి ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చి ఉపాధి కోసం వలస వచ్చినటువంటి కూలీలకు కూడా కొంతమంది ఇంటి నెంబర్లు వేసి అక్రమ ఓట్లను నమోదు చేపించారని, వాటిని వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ లోపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో నిజాయితీగా పని చేయాల్సిన బూతు స్థాయి అధికారులు కొంతమంది ఇచ్చేటువంటి లోపకారి ఒప్పందాలు చేసుకొని వారికి అనుగుణంగా ఓటర్ లిస్టును తయారు చేపిస్తున్నారని, అలాంటి బిఎల్ఓ లపై ఉన్నతాధికారులు చట్టపరమైనటువంటి చర్యలు తీసుకొని వారిని తొలగించాలని కోరారు గతంలో కొంతమంది ఇలాంటి బోగస్ ఓట్లతోనే గెలుపొందారని వీటిపై ఆర్డిఓ, కలెక్టర్ ఎన్నికల కమిషనర్ కి ఫిర్యాదు చేసినప్పటికీ కొన్ని ఓట్లను మాత్రమే తొలగించి మిగతా ఓట్లు అలాగే కొనసాగుతున్నాయని, తప్పులతడకగా ఓటర్ లిస్టు ఉందని ఎద్దేవా చేశారు. కొంతమంది మున్సిపాలిటీ పరిధిలో వార్డులు మారినప్పటికీ ఇదే వార్డులో వారికి ఓటు హక్కు కల్పించాలని, కొంత మంది అద్దెకు ఉండేటువంటి కుటుంబాలు వేరే ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికి వారి ఓట్లు తొలగించకుండా యధావిధిగా ఓటర్ లిస్టులో కొనసాగుతున్నాయని, అధికారులు వెంటనే తాము ఇచ్చేటువంటి లిస్టు ప్రకారం వారి ఓట్లను తొలగించాలని అధికారులకు ఫిర్యాదు చేశారు.

## కేరళ పాఠశాల విజ్ఞాన యాత్ర...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

కోరుట్లలోని కేరళ హై స్కూల్ విద్యార్థులు యూకేజీ నుండి ఆరవ తరగతి వరకు తమ ఉపాధ్యాయులతో కలిసి కరీంనగర్ మల్టీపర్పస్ పార్క్ లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ - విజ్ఞాన విహార యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రెసిడెంట్ ఎం.ఏ. బారీ, ప్రత్యేక అతిథిగా అడ్వకేట్, సోషల్ వర్కర్ దొంతుల వాణి రవీందర్ హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలను పరిశీలించి ప్రాథమిక శాస్త్ర విజ్ఞానం పొందారు. ఈ విజ్ఞాన విహార యాత్ర ద్వారా పిల్లలు శాస్త్ర విషయాలను ఆసక్తిగా నేర్చుకోవడంతో పాటు ఎంతో ఆనందంగా గడిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో జ్ఞానాన్ని, ఆసక్తిని పెంపొందిస్తాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మిస్ సేలిన్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యం

### -- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

### -- సీనియర్ ఉద్యమ నేత పలకల ఈశ్వర్ రెడ్డి అభినందన సభ

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

విద్యారంగం ప్రభుత్వ ఆధీనంలో ఉండి, ప్రజాతంత్ర పద్ధతిలో అందించినప్పుడే సమాజంలో నిజమైన మార్పు వస్తుందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్, సీనియర్ ఉద్యమ నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా హుజూరాబాద్ లో ఏర్పాటు చేసిన విద్యా సదస్సు, అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... నేడు విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని కోదండరాం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగం కుచించుకుపోతూ, కార్పొరేట్ శక్తులు విస్తరించడం సమాజానికి తిరోగమన సంకేతమని ఆయన పేర్కొన్నారు. విద్య ద్వారానే




ప్రశ్నించే తత్వం వస్తుందని, అందుకే పాలకులు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. స్కిల్ యూనివర్సిటీకి ప్రైవేటు పారిశ్రామికవేత్తను ఛాన్సలర్‌గా నియమించడమే ఇందుకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల రీడిజైనింగ్, భారీ వ్యయం వల్ల రాష్ట్రం అప్పుల పాలు కావడమే నేడు ఉద్యోగుల బకాయిలు చెల్లించలేని స్థితికి కారణమని ఆయన విశ్లేషించారు. ఈశ్వర్ రెడ్డి కేవలం ఉపాధ్యాయునిగానే కాకుండా, సామాజిక మార్పు కోసం మరియు తెలంగాణ ఉద్యమం కోసం నిరంతరం శ్రమించిన గొప్ప పోరాటయోధుడని కొనియాడారు. సదస్సులో ప్రధాన వక్తగా పాల్గొన్న వీక్షణం సంపాదకులు ఎన్. వేణుగోపాల్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రచారం చేస్తున్న " తెలంగాణ రైజింగ్ - 2047 " లో విద్యారంగానికి సరైన ప్రాధాన్యత లేదని విమర్శించారు. అప్పటి చంద్రబాబు నాయుడి " విజన్ - 2020 " లాగే నేటి ప్రభుత్వ విధానాలు కూడా ప్రజలను భ్రమల్లో ముంచుతున్నాయని, వీటి వల్ల పెట్టుబడిదారులకే లాభమని ఆయన స్పష్టం చేశారు

డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు పేరుకుపోయాయని, ప్రభుత్వం చిత్తశుద్ధితో వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచకుండా పథకాలు ప్రకటించడం వల్ల ప్రయోజనం లేదని ఆయన పేర్కొన్నారు.

-- పుస్తకావిష్కరణ...

ఈ సందర్భంగా కోదండరాం చేతుల మీదుగా "ఉద్యమాల ఉపాధ్యాయుడు పలకల ఈశ్వర్ రెడ్డి" ప్రత్యేక సంచికను విడుదల చేశారు. ఈ సభలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవాల నరహరి, చకినాల రామ్ మోహన్, వీక్షణం సంపాదకులు వేణుగోపాల్, డాక్టర్ ఎం. గంగాధర్, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

నగరంలోని పద్మశాలి సంఘ భవనంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు..





జిల్లా అధ్యక్షుడు చిందం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ఆర్డీఓలు కుందారపు మహేశ్వర్, బొద్దుల గంగయ్య, నక్క శ్రీనివాస్, డీఆర్డీఓ డిప్యూటీ సీఈఓ మచ్చ గీత, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడాల సురేందర్, పోపా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సహ అధ్యక్షుడు దీకొండ భూమయ్య, వొడ్నాల చంద్రమోళి, దాసరి రాజమల్లు,ఉపాధ్యక్షులు మిట్టపల్లి రాజేంద్రప్రసాద్, దూస రాజశేఖర్, అడెపు రాజేంద్ర ప్రసాద్, కొలిపాక కావ్య, గుడ్ల మమత,ప్రధాన కార్యదర్శి వంగ రవీందర్, కోశాధికారి మంచి కట్ల రవీందర్, కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అభ్యంతరాలు లేకుండా మ్యాపింగ్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

నగరపాలక సంస్థ పరిదిలోని 66 డివిజన్ల ముసాయిదా ఎలక్ట్రోరల్ జాబితాపై వచ్చే అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కరీంనగర్




నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో అభ్యంతరాల పరిశీలన, వార్డుల వారిగా ఓటర్ల మ్యాపింగ్ పై చర్చించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ అధికారులతో మాట్లాడుతూ ప్రచురించిన ఎలక్ట్రోరల్ జాబితా పై వచ్చే అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలించి, ఎలాంటి లోటు పాట్లు జరగకుండా డివిజన్, పోలింగ్ బూత్ ప్రకారం మ్యాపింగ్ చేయాలన్నారు. జాబితాను డివిజన్ ఓటర్ల ప్రకారం ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని, సరైన పద్దతిలో ఓటర్ జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

## సిపిఐ వందేళ్ళ సంబరాలుపార్టీల ఐక్యతే దేశానికి ప్రత్యామ్నాయం

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ప్రస్తానంలో ప్రజాపోరాటాలు, ఉద్యమాలు, నిర్భంధాలు త్యాగాలతో కూడిన చరిత్ర అని, ప్రజల పక్షాన నిలబడి కొట్లాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి అన్నారు. కరీంనగర్ లో ఆదివారం కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ శతవసంతాల ముగింపు ఉత్సవాల సభకు పల్లా వెంకట రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక రెవెన్యూ గార్డెన్ లో జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సభలో పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26తో వందేళ్లు పూర్తి చేసుకుందని, ఈ




దేశంలో వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక రాజకీయ పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాట అనంతరం తెలంగాణాలో రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుం మొయినోద్దీన్ లాంటి కమ్యూనిస్టు పార్టీ నాయకులు తెలంగాణ సాయిధ పోరాటానికి పిలుపునిచ్చారని తెలిపారు. నిజాం కు వ్యతిరేకంగా పోరాడి ఈ ప్రాంతంలోని గ్రామాలను వెట్టి నుంచి విముక్తి చేసి లక్షల ఎకరాలు పంచిన చరిత్ర సిపిఐకుందని అన్నారు.కమ్యూనిస్టు పార్టీ నుంచి గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రయోజనాలు, ప్రజా సమస్యల పరిష్కారం ఎంతగానో క్రుషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయీకరణ,రాజభరణాల రద్దు వంటి కార్యక్రమాలు సిపిఐ పోరాటాల ఫలితంగా అమలయ్యాయన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు దారదత్తం చేస్తోందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని యధాతదంగా కొనసాగించాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చాద వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేణ శంకర్, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సదానందం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహా, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షురాలికి శాలివాహనుల సన్మానం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీతఅనిల్‌గౌడ్‌ను శాలివాహన కుమ్మరి సంఘం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. సర్పంచ్‌తోపాటుగా వార్డు సభ్యులు దరిపల్లి రమ్య శ్రీని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మాట్లాడుతూ గ్రామంలో అన్నివర్గాలకు అండగా ఉంటామన్నారు. కుమ్మరుల సమ!!స్యలు పరిష్కరిస్తామన్నారు. కుల వృత్తులను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షుడు నాంపల్లి సమ్మయ్య, ఉపాధ్యక్షులు రాదరపు శ్రీనివాస్, దరిపల్లి కొమురయ్య, నాంపల్లి చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.



## పారమిత విజ్ కిడ్ కాంటెస్ట్ కి విశేష స్పందన

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

కరీంనగర్ పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన విజ్ కిడ్ కాంటెస్ట్ 202526కి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభించింది.ఈ కాంటెస్ట్ ని 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న పారమితేతర విద్యార్థులకు నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా తెలంగాణ రాష్ట వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుండి 5 నుండి 10వ తరగతి వరకు గల దాదాపు 3500 కి పైగా విద్యార్థులు ఈ పరీక్ష ని రాసారు. ఈ విజ్ కిడ్ కాంటెస్ట్ ముఖ్య ఉద్దేశ్యము పిల్లలను మ్యాథ్స్, సైన్స్ విభాగాలలో ప్రోత్సాహిం చడానికి, వారిలోని ప్రతిభను వెలికి తీయడానికి దోహదపడుతుంది.ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పదిమంది విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు,జ్ఞాపికలు అందజేయబడుతాయి. అన్ని తరగతులకు కలిపి మొత్తం నగదు పురస్కారం 4 లక్షల రూపాయలను అందజేస్తామని పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులలో సమగ్ర అభివృద్ధిని, నేర్చుకోవాలనే ఆసక్తిని, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఈ పరీక్ష ను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## సర్పంచ్ ను సన్మానించిన ఎల్ఐసి ఏజెంట్ల సంఘం

**ఇనుగుర్తి, జనవరి 04, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాలో ఆదివారం రోజున ఎల్ఐసి అఫీస్ నందు ఎల్ఐసి ఏజెంట్లు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో



ఎల్ఐసి ఏజెంటు అయినా చీన్య తండా నూతన సర్పంచ్ గా ఎన్నికైన జాటోత్ హరిచంద్ ను ఎల్ఐసి ఏజెంటు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ భాను, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సత్యం, ఏజెంట్లు బెల్లంకొండ శ్రీనివాస్, ఈశ్వర్ కుమార్, ఎస్.కె మదర్, పురుషోత్తం, రాజవర్ధన్ రెడ్డి, ఆంజనేయులు, కృష్ణమూర్తి, యాకయ్య, శ్రీనివాస్, వెంకటయ్య, శ్రీనివాస్, హత్తిరామ్, పాషా, పూర్ణ, వెంకటరాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్య ద్వారానే సమాజంలో మార్పు

**మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి4,ప్రభాతవార్త:**

స్త్రీ విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని గిరిజన సామాజిక



చైతన్య వేధిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. ఆదివారం బాలికల సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతిగృహంలో హెచ్‌డబ్ల్యూఓ సుజాత అధ్యక్షతన జరిగిన సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా కిషన్‌నాయక్ పాల్గొని మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే ఉపాధ్యాయురాలిగా ఉంటూ మహిళల హక్కుల కోసం, స్వేచ్ఛ, సమానత్వం కోసం కృషిచేసిన త్యాగశీలి అని కొనియాడారు. సమాజంలో మహిళల విలువల కోసం పోరాటానికి సిద్ధం కావాలని కిషన్‌నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, దుడ్డెల రామ్మూర్తి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కాలేజి అద్యాపకులు ప్రసాద్ పిహెచ్‌డి పూర్తి


**మహబూబాబాద్ టౌన్,జనవరి4,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ ఇంజనీరింగ్ కళాశాల అద్యాపకులు పిన్నోజు ప్రసాద్ కరీంనగర్ శాతవాహన యూనివర్సిటి నుండి కెమిస్ట్రీ విభాగంలో పిహెచ్‌డి పూర్తి చేశారు. ప్రస్తుతం మహబూబాబాద్ ఇంజనీరింగ్ కళాశాలలో రసాయనశాస్త్ర విభాగంలో సహాయక ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రసాద్ తన పరిశోధనను డాక్టర్ సరసిజ మార్గదర్శకత్వంలో పూర్తిచేశారు. ఆయన పిహెచ్‌డి థీసిస్ శీర్షిక సింథసిస్ ఆఫ్ నోవెల్ ట్రైజోల్ హైబ్రిడ్, యాంటీకాన్సర్ యాక్టివిటి స్టడీస్ పై పరిశోదనలు చేశారు. మొత్తం ఐదు పరిశోధన పత్రాలు సమర్పించగా అందులో మూడు అంతర్జాతీయ సదస్సు పత్రాలు, రెండు పేటెంట్లు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రసాద్‌ను కళాశాల ప్రిన్సిపల్ ఏ.బలరాంనాయక్, కళాశాల అద్యాపక బృందం అభినందించారు.

## ప్రజల పక్షాన నిలబడే ధైర్యమే వార్త దినపత్రిక ప్రత్యేకత.మంత్రి సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

మేడారంలోని హరిత హోటల్ వేదికగా ఆదివారం వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. తన చేతిలో మీదుగా వార్త దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఒక విషయం గర్వంగా చెప్పాలన్నారు.. వార్త దినపత్రిక కేవలం వార్తలను ప్రచురించే పత్రిక మాత్రమే కాదు, ప్రజల హృదయాల స్పందనను పట్టుకునే ఒక బాధ్యతాయుతమైన వేదిక అని మంత్రి సీతక్క అన్నారు. సమాజంలో ఎవరైనా బాధలో ఉంటే, వారి గొంతుగా నిలిచేది నిజమైన జర్నలిజం. అలాంటి జర్నలిజాన్ని వార్త దినపత్రిక నిబద్ధతతో కొనసాగి స్తోందని ,బడుగు, బలహీన, అనగారిన వర్గాల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో వార్తాపత్రిక చూపుతున్న చిత్తశుద్ధి అభినందనీ యమన్నారు.అనేక సమస్యలపై నిష్పక్షపా తంగా వ్యవహరిస్తూ, నిజం వైపు నిలబడటం అంత సులభమైన విషయం కాదు. ఒత్తిళ్లు ఉన్నా, ప్రలోభాలు ఎదురైనా, ప్రజల పక్షాన నిలబడే ధైర్యం



వార్త దినపత్రిక ప్రత్యేకత. ముఖ్యంగా ఆదివాసీ, గిరిజన సమాజాల సంస్కృతి, సంప్రదాయాలు, వారి హక్కుల కోసం ఈ పత్రిక చేస్తున్న అక్షర సమరం ప్రశంసనీయం అన్నారు.ఇలాంటి విలువలతో కూడిన పత్రికలు మరింత బలపడాలని,నిజాన్ని చెప్పే కలం ఎప్పుడూ తలవంచకూడదని,భవిష్యత్తులో కూడా వార్త దినపత్రిక ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, సమాజ మార్పుకు దోహదపడే శక్తిగా ముందుకు సాగుతున్న యాజమాన్యానికి, పత్రికాధిపతి గిరీష్ కుమార్ సంఘీ కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ములుగు జిల్లా బ్యూరో గంగాధర్ రెడ్డి, జిల్లా క్రైమ్ బ్యూరో వాసం నాగరాజు, రీజనల్ కోఆర్డినేటర్ దావూద్, కళ్లెం రవీందర్ రెడ్డి, వేమ సురేష్, బచ్చు రవిచందర్, గౌరీ శంకర్, పిల్లలమర్రి శివ,దామోదర్ పాల్గొన్నారు.

## వెనిజులాపై అమెరికా దాడులను ఖండిస్తున్నాం:ఎం సిపిఐయు

**ఇనుగుర్తి, జనవరి 4, ప్రభాతవార్త:**



ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఎం సిపిఐ యు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వెనిజుల దేశంపై అమెరికా దాడి చేయడం ను స్తానిక అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎం సిపిఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. అమెరికా సామ్రాజ్యవాద యుద్ధోన్మాదమే వెనిజుల దేశం లోని కారకాస్ మరియు ఇతర ప్రాంతములలో పౌర మరియు సైనిక స్థావరాలను లక్ష ్యంగా చేసుకొని దుర్మార్గమైన సైనిక దాడులను చేయడాన్ని నిరసిస్తున్నామని ఆయన అన్నారు. అమెరికా దేశం ఐక్యరాజ్యసమితి నియమిత సూత్రాలను, భద్రత మండలి నియమ నిబంధనలు ఉల్లంఘించి, దాడులకు దిగడం అన్ని రకాల అంతర్జాతీయ ప్రమాణాలు ధిక్కరించడమే అవుతుందని ఆయన అన్నారు. అమెరికా యుద్ధోన్మాదం మూలంగా ప్రపంచ శాంతి,!! సౌభ్రాతృత్వమునకు, వర్తమాన, స్వయం ప్రతిపత్తి, స్వయం పోషక విధానములు కలిగిన దేశాలను కుదేలు చేయడం అదేవిధంగా యుద్ధం మూలంగా మానవాళి వినాశనం జరుగుతుందని ఈ దుర్మార్గమైన చర్య ను ఈ విధానాన్ని శాంతి కాముకులు స్పందించి నిరసన వ్యక్తం చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో.. ఎంసిపిఐ యు మండల నాయకులు చాపల మహేందర్, శ్రీకాంత్ , జి మదర్, చాపల కర్ణాకర్, కే శ్రీను, జనార్ధన్,!! అమీర్ ఐల్ మల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకాలకు ఇచ్చిన హామీలు అమలుపరిచే ఉద్యమం

**ఆగదు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సమ్మెట సమ్మయ్య గౌడ్**

**నరసింహుల పేట జనవరి 4 ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి అధికారం చేపట్టి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మాట ఇచ్చిన మాట నిలుపుకో పోవడంతో ఆదివారం హైదరాబాదులోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ సీనన్న అధ్యక్షతన హైదరాబాదులో జయశంకర్ ప్రాంగ ణంలో నిర్వహించే రిలే నిరాహార దీక్షకు మండలం నుండి ఉద్యమకారులు భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఉద్యమకారులను గుర్తించి ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచాలని లేనిపక్షంలో హామీలు అమలుపరిచే వరకు నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బానోతులాలు , ఖాజామీయ సాయి కృష్ణ రమేష్ వెంకటయ్య నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి రైతుకు పంటకు కావలసిన యూరియా బస్తాలు అందిస్తాం

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి సరిత**

**నరసింహుల పేట జనవరి 4 ప్రభాతవార్త**

మండలంలోని యాసంగి పంట కాలానికి రైతులు కావలసిన ప్రతి పంటకు ఎలాంటి కొరత లేకుండా యూరియా అందిస్తామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి సరిత అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక సొసైటీ కేంద్రంలో యూరియా పంపిణీ కేంద్రానికి ఆకస్మికంగా వచ్చి పరిశీలించి అనంతరం రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లా అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులు సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేసి రైతులకు ఎలాంటి యూరియా కొరత లేకుండా ప్రతి రైతును సాగుచేసిన పంటల వివరాలను సేకరించి యూరియా కార్డుల ద్వారా రైతులు కావలసిన యూరియాను అందించడం జరుగుతుందని రైతులు ఎవరు కూడా యూరియా కోసం ఆందోళన చందనవసరం లేదని ఆమె రైతులకు భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ సీఈవో వెంకన్న ఏఈఓ మోనిక సిబ్బంది సురేష్ తదితరులు



## ఆర్థిక సాయం చేసిన జాడి వెంకటేశ్వర్లు

గంగారం జనవరి **04**ప్రభాతవార్త



గంగారం మండలం మడగూడ గ్రామానికి చెందిన యాప కిరణ్ ఇల్లు శుక్రవార్రం విద్యుత్ షార్ట్ సర్కిట్ తో పూర్తిగా కాలిపోయి ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్న కుటుంబానికి గంగారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ఆదివారం యాప కిరణ్ కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర సరుకులు బియ్యం, పప్పులు, కూరగాయలు, ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూఅగ్నికి ఆహుతి అయి సర్వం కోల్పోయిన కుటుంబం తమ వస్తువులు బట్టలు , నగదు , ముఖ్యమైన పత్రాలు, నగలు..కోల్పోయి తీవ్ర ఆర్థిక, మానసికంగా ఇబ్బంది పడుతున్నారు, ఇన్ని సంవత్సరాల కష్టం,తో నిర్మించుకున్న ఇల్లు, ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు, కావున స్వచ్ఛంద సంస్థల ముందుకు వచ్చి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కిరణ్ కుటుంబానికి అండగా నిలబడడానికి ముందుకు రావాల్సిందిగా మేధావులకు, ఉద్యోగులకు, వ్యాపారస్తులకు , మానవతా దృక్పథంతో ఎవరైనా ఈ కుటుంబానికి తమకు తోసినంత ఆర్థిక సాయం చేసి వారికి అండగా నిలబడాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మడగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసం సురేష్, ఉపసర్పంచ్ దుర్గారావు శ్రీలత, మాజీ సర్పంచ్ సుంచ వెంకట్ లక్ష్మి ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం లవ్వయ్య, యాప అశోక్ , సమ్మయ్య, మోకాళ్ళ రాజు, దుర్గం ముత్తయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి గౌడ కౌండిన్య సంఘం భరోసా



**ఇనుగుర్తి, జనవరి 4, ప్రభాతవార్త:**

ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన గౌడ కౌండిన్య సంక్షేమ సంఘ సభ్యులు బండారి శ్రీనివాస్ తల్లి సముద్రమ్మ అనారోగ్యం తో మృతి చెందటం తో ఆదివారం నాడు వారి కుటుంబాన్ని గౌడ కౌండిన్య సంక్షేమ సంఘ భాద్యులు పరామర్శించి, సముద్రమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి, సంఘం తరుపున ఇచ్చే 2500 రూ. అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు కూటికంటి మధు, కోశాధికారి వేముల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందునూరి శ్రీనివాస్, సంఘం నాయకులు పాల సంపత్, కూటికంటి చిన్న మధు, దుబ్బాక రవి, బుర్ర సందీప్, బండారి రామక్రిష్ణ, బండారి లింగమూర్తి పాల్గొన్నారు.

## రాష్ట్ర వాలీబాల్ జట్టుకు లావణ్య ఎంపిక



**నరసింహుల పేట జనవరి 4 ప్రభాత వార్త**

మండలంలోని జయపురం గ్రామానికి చెందిన క్రీడాకారుని చందు లావణ్య తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ జట్టుకు ఎంపిక కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు వారణాసిలో జరుగుతున్న 72వ జాతీయ వాలీబాల్ పోటీలకు నేటి నుంచి 11వ తేదీ వరకు హాజరు కావడం జరుగుతుందని జే పురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కోచ్ వీరారెడ్డి తెలిపారు లావణ్య ఎంపిక కావడంతో గ్రామానికి చెందిన వంగాల చారిబుల్ ట్రస్ట్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ ఎగ్జిటివ్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి గ్రామస్తులు అభినందించారు.

## అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

**చండూరు,జనవరి4,ప్రభాతవార్త:**



చండూరు కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామివారి దేవాలయ నిర్మాణం కోసం తన వంతు సహాయంగా పెండం వెంకన్న 51,116రూ పాయలను ఆదివారం

దేవాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ వారికి, వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లకాలం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నానని అన్నారు. అదేవిధంగా దేవాలయ నిర్మాణం అత్యంత వేగంగా జరుగుతున్నదని ఆరు నెలలలోపు దేవాలయ నిర్మాణం పూర్తవుతుందని దీనికిగాను భక్తులు అత్యధిక విరాళాలు ఇచ్చి తోడ్పాటు అందించాలని కోరారు.

## మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా రాజునాయక్



**కొండమల్లేపల్లి,జనవరి4,ప్రభాతవార్త:**

ఎట్టకేలకు కొండమల్లేపల్లి మండల సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడుగా రమావత్ రాజు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని 20గ్రామపంచాయతీల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన సర్పంచ్‌లఫోరం అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా కేశ్యతండ గ్రామసర్పంచ్ రామావత్ రాజునాయక్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా చెన్నారం సర్పంచ్ రమావత్ తులసీరామ్‌ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ శనివారం రాత్రి కొందరు నాయకులు కలిసి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుని ఎన్నుకోవడం సరికాదని అన్నారు. మండలంలోని సర్పంచ్ అభ్యర్థుల సమక్షంలో ఆదివారం ఈ ఎన్నిక జరిగిందని తెలిపారు. సర్పంచుల సమస్యలపై ఎమ్మెల్యే బాలునాయక్ ఆశీస్సులతో పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, తనను అధ్యక్షునిగా ప్రతిపాదించిన కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి, సహకరించిన తోటి సర్పంచ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బోయినిశేఖర్, నేనావత్ కృష్ణ, మంతు నాయక్, అంగోత్ సుగుణ, సుమలత, శ్రీపతి తదితరులున్నారు.

## ద్విచక్ర వాహనదారునికి హెల్మెట్ తప్పనిసరి

**కొండమల్లేపల్లి,జనవరి4,ప్రభాతవార్త:**



ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అని కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో పెట్రోల్ బంకుల నిర్వాహకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ లేని వారికి పెట్రోలు నిరాకరించాలని ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనల వల్లనే ఎక్కువ జరుగుతున్నాయని దీన్ని నివారించేందుకు హెల్మెట్ వాడకం తప్పని సరి చేయాలని పెట్రోల్ బంకుల యజమానులకు సూచించారు. ఈ సమావేశంలో కొండమల్లేపల్లి తహసీల్దార్ నరేందర్, ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బావిలో పడి యువకుడి మృతి

**బచ్చన్నపేట, జనవరి 4 ప్రభాతవార్త**



:ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంతో సహ వ్యవసాయ బావిలో పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలం సుంచనకోట గ్రామవద్ద గల చేర్యాల నుండి పడమటికేశ్వపూర్ కు వెళ్లె రహదారి పై చోటు చేసుకుంది. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటికేశ్వపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ (30) ద్విచక్ర వాహనంతొ పాటు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు.

# సమస్యల వలయంలో తల్లాడ పంచాయితీ సిబ్బంది కొరత..

**కోతుల సమస్య, వెలగని వీధి దీపాలు..**

**సమస్యలపై దృష్టి సారించిన నూతన సర్పంచ్**

**తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త**






తల్లాడ మేజర్ పంచాయితీలో సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. ఓ వైపు నిధుల కొరత.. మరో వైపు పాలకవర్గం లేకపోవడంతో అధికారులు కూడా తమ పని తాము చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్నారు. జిల్లాలోనే మేజర్ పంచాయితీగా ఉన్న తల్లాడ పంచాయితీలో పారిశుద్ధ్య కార్యక్రమాల పనులు చేసేందుకు సిబ్బంది కొరత గ్రామంలో వీధి దీపాలు లేక కొన్ని రహదారులు అంధకారంలో ఉన్నట్లు తెలుస్తోంది. పంచాయితీలకు నిధుల కొరత ఉండటంతో విద్యుత్ లైట్లు కూడా అప్పు ఇవ్వడం లేదు. ఈ పరిస్థితి మండల వ్యాప్తంగా ఉంది. అలాగే కోతుల బెడద తీవ్రంగా ఉంది.

పంచాయితీ అభివృద్ధి కంటే కోతులను పట్టించాలని పంచాయితీ ఎన్నికల్లో ప్రచారానికి వెళ్ళిన సర్పంచ్‌లను ప్రశ్నించగా గెలిచిన సర్పంచ్ తాను మొదటి ప్రాధాన్యత అవసరమైతే ప్రజల భాగస్వామ్యంతో సమస్య లేకుండా చేయిస్తానని హామి ఇచ్చారు. అలాగే పంచాయితీ పరిధిలో గాంధీనగర్ తండా, నారాయణపురం గ్రామాలు తల్లాడ పంచాయితీలో ఉండగా సీసీ రోడ్లు గత ప్రభుత్వ హయాంతో పాటు స్థానిక ఎమ్మెల్యే కూడా సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయడంతో రోడ్లు దాదాపు 70 శాతం పూర్తవ్వగా డ్రైనేజీలు చూద్దామన్నా కనిపించడం లేదు. ప్రధానంగా కేతినేని థియేటర్ నుండి బస్టాండ్ వరకు కొత్తగూడెం రోడ్డు నుంచి బస్టాండ్ వరకు డ్రైనేజీల లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు.

అలాగే తల్లాడ రింగ్‌రోడ్డు నుండి బస్టాండ్‌వైపు నీళ్ళు వెళ్ళాలంటే వెళ్ళే పరిస్థితి లేదు. నేషనల్ హైవే అధికారులు ఇటీవల అండర్ గ్రౌండ్ ద్వారా పైప్‌లు వేసి తరలించాలని చేసిన ఫలితం విఫలమైంది. అప్పట్లో ఎంపిడిఓ సురేష్‌బాబు, అప్పటి తహశీల్దార్ సురేష్‌కుమార్, ఈఓ ఎన్‌యుఎంవి కృష్ణారావులు వారిపై ఒత్తిడి తెచ్చిన సంబంధిత నేషనల్ హైవే ఏఈ పల్లిపాడు వరకు మరమ్మత్తులు చేసుకుంటూ వచ్చామని, త్వరలోనే తల్లాడలో చేస్తామని చెప్పి పతా లేకుండా పోయారు. తల్లాడ టూ దేవరపల్లి రోడ్డు నేషనల్ హైవే పరిధిలో ఉండటంతో ఆర్అండ్‌బి పంచాయితీ రాజ్ అధికారులు ఏమీ చేయలేని నిస్సాహక స్థితిలో ఉన్నారు. దీంతో ఇటీవలే సర్పంచ్‌గా ఎన్నికైన పెరిక నాగేశ్వరరావు సమస్యలపై దృష్టి సారించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సర్పంచ్ స్వతాహాగా రాజకీయ నాయకుడు కాకపోయినా సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తిగా గుర్తింపు ఉంది. సర్పంచ్‌గా తన పరిధి తెలుసుకుని నిధులు సమీకరించి సమస్యలను గుర్తించి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. ముందు పంచాయితీలో పనిచేసే కార్మికుల వేతనాలు సాధారణ కూలీల కంటే దయనీయంగా ఉండటంతో ఆయన దానిపై ఉన్నతాధికారులతో చర్చించి వేతనాలు పెంచి పంచాయితీలో పట్టు సాధించడం కోసం చేస్తున్న కృషి ఫలించాలని ఆశిద్దాం.

## మూడు ఇసుక టిప్పర్లు పట్టివేత



**తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు నుండి ఖమ్మంకు అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక టిప్పర్లను ఎస్సై ఎన్. వెంకటకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. తెల్లవారుఝామున వాహనాలు గ్రీన్ ఫీల్డ్ హైవేపై అధికారుల కళ్ళు గప్పి, తల్లాడ మండలం, కేశవాపురం వద్దకు రాగానే సమాచారం అందుకున్న ఎస్సై వాటిని స్వాధీనం చేసుకుని ముగ్గురు డ్రైవర్లతోపాటు ఖమ్మంకు చెందిన స్మగ్లర్ సుమంత్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్. వెంకట కృష్ణ తెలిపారు. అనుమతుల్లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. గత ఐదు నెలల క్రితం కేశవాపురం వద్ద ఎస్సై టిప్పర్లను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

## నలుగిరి పై హైనా దాడి...

**బచ్చన్నపేట, జనవరి 4 ప్రభాతవార్త**



:బచ్చన్నపేట మండలం రామచంద్రపురం గ్రామంలో మేకలను కాస్తున్న కాపరులు పైసా బాల మల్లయ్య, చిమ్మ సాయిలు, ఒగ్గ కొండయ్య వీరికి సంబంధించిన మేకలపై హైనా దాడి కి ప్రయత్నించింది. అక్కడే ఉన్నా విరు బెదిరించేసరికి వీళ్ళపైకి దాడి చేసింది. హైనా దాడిలో వీపులో, చేతిపై, కాళ్లపై గాయాలయ్యాయి. అలాగే అక్కడే ఉన్న ఇద్దరు పిల్లలపై దాడికి ప్రయత్నించగా వారు అరుపులు చేయడంతో హైన అక్కడినుంచి పారిపోయింది. వారు వెంటనే బచ్చన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స పొంది తిరిగి ఇంటికి వెళ్ళిపోయారు.

## హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి..



**తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త**

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి అంటూ తల్లాడ పోలీస్‌లు హెల్మెట్‌తో ర్యాలీ నిర్వహించారు. ఇంఛార్జి ఏసిపి వసుంధర యాదవ్ ఆదేశాల మేరకు తల్లాడ ఎస్సై ఎన్. వెంకట కృష్ణ ఆధ్వర్యంలో పోలీస్‌లు, రాజకీయ నాయకులు, స్టేషన్‌కు వచ్చిన వారితో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేసినప్పుడు అనుకోకుండా ప్రమాదం జరిగితే వారి ప్రాణాలు గాలిలో కలిసినట్లేనని ఎస్సై వాపోయారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్, సిబ్బంది ఆంగోతు శ్రీను, నాయకులు జక్కంపూడి కిషోర్, ఎర్రి నరసింహారావు, కర్నాటి లక్ష్మారెడ్డి, షేక్ ఈసుబ్, బి. కుటుంబరావు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం సర్పంచ్ పుస్తకాలు వితరణ




**తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త**

కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదినం సందర్భంగా లక్ష్మీపురం సర్పంచ్ ఇనపనూరి అచ్చమ్మ, ఉప సర్పంచ్ బండి బాల శౌరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులను సన్మానించి, పిల్లలకు కావాల్సిన నోట్ పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్‌లు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు.